శ్రీరస్తు



శ్రీమద్దల్లూరగ్రహార

వర్తమానపరిపాలకులగు

దాసుకన్నయమంత్రి మార్తాండులకుం

పుత్రరత్నంబగు

శ్రీరామపండితునిచే రచియింపంబడిన

అనల్పజల్పితాకల్పకల్పవల్లీ.

నాటకపత్రిక.

ప్రమాదిసంవత్సర భాద్రపదము, ఆశ్వీజము, కార్తీకము

మార్గశిరము, పుష్యము,

బందరు కేశవరాజు సమూహము వారి

స్వధర్మప్రకాశినీ ముద్రాక్షరశాలయందు ముద్రింపంబడియె.



జనవరి ౨౦ తేది ౧౮౮౦ సం॥

పస్తుత్కాలమునందు సదాచార పరివర్తకులారా నేనిప్పుడు అన్యమ
...కొందరు ...ప్పించిన్ను విషయము సదాచారపత పాతబుద్ధితోను
...స్వేచ్ఛా... శాస్త్రీయమని తమ చెందంబుల వదో వి
...గనకు బుద్ధిమంతులగు వర్ణ శ్రేష్ఠులంగీకరింతురని నమ్ముచున్నా దను
...శాస్త్రీయమును విడిచి విషయవిచారమే పెట్టుకొని కూడ్పంటినినివ
...మందలిసుఖమును పోగొట్టుకొనుటయే కాక క్రమక్రమముగా నం
...హై బ్రాహ్మణాది వర్ణధర్మములను మరచి చెడిపోదుము. ఇతరు
...స్పష్టియుం చెందగాను గాగనపడినను ఏవరి దురాచారము వారికి నష్ట
...ను గలుగ జేయక మానదు.
...శాస్త్రీయప్రచారములను ద్రోగతనము వారు మాన్పించి ఖ్యాతి చెందె
...గాని చేయించి ఖ్యాతి చెందరు.
వైదికాచారములను విమర్శించునట్టు వేదశాస్త్రపురాణేతి హా
...లు ప్రమాణములు గాని విషయవిచారంబు జేసుకొని మనలో మన
... పరిశోధించుటకు శక్తులము కాము.
వేదశాస్త్రవత పాతబుద్ధియు వర్ణాశ్రమాద్యభిమానమును, కర్మ
తో సంబంధించినంతవరకు నావశ్యకములు,
మనమిప్పుడు నవీనముగా నొకసిద్ధాంత మేర్పరచుటకు గాని, అసిన
...క్షమని అవలంబించుటకు గాని సమర్థులము కాము. అయినను వర్ణా
...మాద్యభిమానము గలిగి శాస్త్రీయాచారముల నవలంబించుట మహా
...భావులగు కొందరికే గాని, అందరికిని సాధ్యము కాదు.
మనశాస్త్రములను భ్రాంతిగా విశ్వసించని యితరులు మనలను దూ
...చిరేని, వారిది, గాకుసత్యమని మనము నిశ్చయముగా నమ్మవల
...మును. అట్టివారితోనే విషయము వగాని మనకు సంబధము లేదు వారు
...పించిన విషయమును మనము విమర్శించుటయు ననావశ్యకము
విరుద్ధధర్మములను జెప్పువారి సమ్ముఖమున నే విషయము గాని మన

(?)గియుండుటమన మెరిగినదే కామమునిద్రాహారములవంటిది కాదు ఆ పిలేకున్న కొన్నినాళ్లకే మృతిసిద్ధమైయుండుమిధునకర్మ లేకచచ్చు వారినెచ్చటను గానము ఒకటియేగతియనికాని యికమనకుకలగనేక లగదని కానినిరాశచేసుకొనినవారికి గామంబుకలగనేకలగదు ఒకటి రెండు చవిజూచినవారికినియిదిగాకున్న మరియొకటికలుగుననియా శపెట్టుకొనినవారికిని కామము అధికమైనియమమునకు లోబడకయుం డుననుటకు సందేహములేదు ఇందుకొకలోకదృష్టాంతముచెప్పెద,

జంత్వాహారము నిషేధముగానెంచుకొనిన బ్రాహ్మణులకు దానియందు బుద్ధిపుట్టదు సరికదా రోత గాకూడనుండును, ఇతరులగు శూద్రులకనుదినమును దానియందలి వాంఛయతిశయించుచు నేయుండును.

౨ ఇంతమేలతగులుకొని పోయినవారిలోను గృహంబులనుండి చాటున వ్యభచరించెడి వారిలోను సభర్తృకలసంఖ్యయే అధికముగా నుండునని మనముగట్టిగా చెప్పవచ్చును,

ఇంతకును గామముగదా వ్యభిచారమునకు గారణమనిచెప్పుచున్నారు తలలుబోడి చేసుకొని ఒంటిపూటదిని వట్టినేలబండికొనుచు ముతకబట్టగట్టి వ్రతాములచే కృశించి యలంకారము లెవ్వియు లేకనుండువారి కామము సర్వదా యీకర్మములేలేక యొకడుపోయిన మరియొకనిం గట్టుకొనవచ్చునను బుద్ధిగలవారి కామముకంటె నెక్కువగానుండుననుట యెంత యాశ్చర్యము.—

మారుమనువుగల గొల్లకవల యాంధ్రదేశాంధ్రలోనేమి యితర దేశీయులలోనేమి వ్యభిచారము మిక్కిలిగాగలిగి యున్నదేమనవమును సర్వదా వినుచున్నాము.

కామమును సర్వాత్మనా సంభోగము లేకనేయదంచుకొనుట మనుజులకు సాధ్యమనుటకును అదియోగ్యతరమనుటకును ప్రసిద్ధులగు బాలబ్రహ్మచారులే గొప్పసాక్షిగానున్నారు.

కావున వ్యభిచారముకూడదని చెప్పవలసినపనికి విధవలకు వివాహములుచేయవలసినదని చెప్పుటసరికాదు,

౩ వర్ణాశ్రమాది తారతమ్యములుగల మనమతములో ఇహలోకసుఖమునుబట్టి దయవిచారింపుటకంటె పిచ్చివేరేలేదు.

అట్లువిచారించితిమేని అయ్యో మాలమాదిగ వాండ్రదురవస్థలు చారింపశక్యమా మనదరికయినవాండ్రిం జేరనివ్వమే వాండ్రవాండ్రికునియతములగుకొన్నినీచవృత్తులు దప్పమరియేపని గానిచేయనివ్వమే వాండ్రినుపశువులకంటెనీచముగాజూచుచున్నామే అట్లుదయవిచారించితిమేని కులభేదములనుబ్రహ్మచర్యసన్యాసాద్యాశ్రమములను మానుకొనవలసి వచ్చును.

కావునఆయా శాస్త్రనియమంబులకు లోబడిదయగలిగి యుండవలయు.

ఇహలోకసుఖముకంటె బరలోకసుఖముగొప్పదని మనమునమ్ముచున్నాము గాని పరలోక సుఖప్రాప్తికి హేతువయిన విధవలశీలమును ఇహలోకనీచభోగమందు తలంపుపెట్టి చెడగొట్టినందున మనము నిర్దయుల మగుదుము గాని సదయులము కాము.

౪ మనము వేదశాస్త్రములనే చూచుచున్నాము గాని భగవంతుని యుద్దేశమిట్టిదని యెరుగజాలము సుఖమనుభవింపుటకు నుద్దేశించి అందరిని భగవంతుడుసృజించినాడనుటకు ప్రమాణమేలేదు స్వర్గము నరకముపుణ్యము పాపము సత్పురుషులు దుర్జనులు భాగ్యవంతులు దరిద్రులు సుఖులు దుఃఖులు ఇందుగొందరి యొక్క జననమే భగవంతుని యుద్దేశమా యేమి.

మహాపతివ్రతలగతి తలంచుకొనినపుడు పగవారికయిన మనసు [illegible]ంచుకొని పోదా యందురు.

[illegible] వచ్చుచుండగా దేవునకుగాని బుద్ధిమంతులకుగాని మనవారికందరికిగాని యిప్పటివరకితులకుగాని యిట్లుండే దయగా ఈదుర్విధవాహాకారములు [illegible]గునేమోనని మనసులు దహించుకొని పోవుచున్న వే అందులకుగారణమేమి.

ఒకవేళ వాండ్రదుఃఖముజూచిన మనసు పెరపెరలాడదా యందుకా [illegible] పెరపెర తండ్రి తల్లి అన్న తమ్ములు బంధువులు గతిగా

ము విమర్శింపంబూనుకుంటిమా "విధవకు మ్రొక్కగా నన్నుబోలిబ తుకుమన్నట్లె చెప్పుదురు".

దేశముయొక్కయు వర్ణములయొక్కయు క్షేమలాభములను విచా రించువారందరు వేదశాస్త్రములను గట్టిగానమ్మియుండవలయును.

"కూడుగలిగినదిగదా కులమేలననక" శాస్త్రసిద్ధాంతప్రకారము గా దాముప్రవర్తించుచు నర్హులగువారిం బ్రవర్తింపజేయవలయు.

ఒకడు తాను కులభ్రష్టుండై యితరుల నట్లు ప్రవర్తింపజేయబూను కొనుట "తా చెడినకోతి వనమెల్లం జెరిచినట్లగు"

విషయవిచారమును నమ్మి యాముష్మికప్రయోజనమును జెందుదు ననుట "కుక్కతోకను బట్టుకొని గోదావరిని యీదబూనుటయె యగు"

ఏదేశమునను, ఏకాలమునను, పెద్దలెవ్వరు నంగీకరింపని యొకపని. ధర్మము ధర్మమని చెప్పంబూనుకొనుట తనపిచ్చతన కానందంబని వ ట్లెకదా.

నేనిప్పుడు వ్రాయంబూనుకొనిన కులస్త్రీపునర్వివాహ నిషేధవి షయము విశేష విచారమువలన గాని తెలియక పోవు నంతటిది కాదు.

హిమవంతము మొదలుకొని సేతువువరకుగల దేశమంతటను భూమిపుట్టినది మొదలు మనకాలమువరకు వేదశాస్త్రములను నమ్మిన కులశ్రేష్ఠులందరికిని చక్కగా దెలిసియున్నయదియే.

ఇంతియకాక బహుశతాబ్దములక్రిందట కృష్ణదేవరాయల వారి కాలమున పండిత మండలాగ్రగణ్యులుగా నుండి నేటివరకును బం డితులందరచే నీశ్వరావతారమని పేర్కొనంబడిన యప్పయదీక్షితు లవారు తనకుమారికకు సంభవించిన యాపత్తునకు దుఃఖించి యు ప్పటికి బూర్వమందే స్త్రీలకు పునర్వివాహ నిషేధము బలము గాబూనిపట్టుచున్నందున ఏవిధమునైన పునర్వివాహము సిద్ధాంతీకరింత మనితలంచి తనపాండిత్యప్రకర్షవలన గొందరినోడించియు దుదకు భీ యిదిసర్వధానిషిద్ధమని తనకుమిగుల దుఃఖకరమయినప్పటికి నిగూఢురి విధవాత్వమును సహించెనేగాని పునర్వివాహమును జేయలేదని ౯

ప్రతిమనవారందరు జెప్పుకొనుచునేయున్నారు.

ఇటీవలకొందరు వర్ణధర్మములు సెరువదలచి స్త్రీపునర్వివాహము శాస్త్రసమ్మతమనియు నది యాచరింపదగుననియు నింగ్లీషుభాషలో గ్రంథములు రచించి దొరతనమువారిని ప్రేరేపించిరి గానితడనే విఫలమనోరథులైరి.

ఈ స్త్రీపునర్వివాహములను జేయుటవలన గలిగెడునష్టములను గాని చేయకుండుటవలన గలిగెడులాభములనుగానిచూపుటకుయుక్తి కంటె శాస్త్రములనుబలముగాబుచ్చుకొనవలయును.

అట్టియుక్తులను జెప్పుటకుగాని శాస్త్రమునువివరించుటకుగాని నాకువిశేష సామర్థ్యములేకున్ననుకులభ్రష్టులు కాదలంచుకొనువారిమరవస్థను జూడలేక యధైర్యమునువిడిచి శాస్త్రమార్గము ననుసరించి కొంచెము ప్రసంగింప సాహసించుచున్నాడను.

జగదీశ్వరుండుధర్మపక్షావలంబియగుటయెల్లవారు నొప్పుకొనక తప్పదు.

౧ నియమంబులచే గామంబునడంపవలయు నతిఅభ్యాసమువలన సాధ్యమేకాని అసాధ్యముకాదు నియమాభ్యాసము లేనివారలు నూరుగురును ఏకకాలమునగట్టుకొనిననుగామోపశాంతిగానేరదు నియమము విడనాడినవారలకొందరుపెక్కుండ్రతోగూడియుగామోపశాంతిలేకనేయున్నారుఇంద్రియనిగ్రహము చేసినసన్యాసులెన్ని దేశములలోలేరునైష్ఠికబ్రహ్మచారులెందరుండెడువారుకారుకామోపశ కాలంబుమొదలు అనేకసంవత్సరములు దుష్ప్రవర్తనలేక నియమం… నవర్తించువారెందరెన్ని దేశములలోలేరు భర్తలుదేశాంతరగతులయ్యుషండులయ్యు దీర్ఘరోగులయ్యుకులభ్రష్టులయ్యునుండినవారిభార్యలలో ఆమరగొంతము దుష్ప్రవర్తనలేక యుండువారినెందరినిజూచుచున్నాముగాము విధవలలో నియమంబుగల వారలెందరులేరు జోడుగూడక కట్టుబడియున్నయేనుగులెన్ని లేవు గుఱ్ఱములెన్ని లేవు పశులెన్ని లేవు కామము మనుష్య పశుపక్ష్యాదులకు సమానమేఅయినన్నియు జచ్చిపోలేదు సరికదా సంసర్గములేనందున శరీరదార్ఢ్యముగ

[illegible] మూలసంతోషములు గొనుచుండుగనుటకును మనవారందరును ఒప్పుకొని [illegible] భూమండలము యొక్క యావజ్జనసంఖ్యనే తెలిసికొనజా [illegible] శతాబ్దముల జనసంఖ్య తెలుసుకొనుట కేమియీలవుంన్న

ఆస్త్రీ పురుషులజననము సమానసంఖ్యాకమని యొప్పుకొనిన స్త్రీ [illegible] పురుషుల కంటెను మరణము తక్కువ యనుట నిశ్చయమ

స్త్రీ [illegible] గృహములలోనుండి సర్వదా రక్షింపబడు చేయుచుండురు ఎండయందిరుగుచు వడగొట్టియు, వానయందిరుగుచు పిడు గు పడియు, అడవులయందిరుగుచు మృగంబులచే గొట్టబడియు, లౌకికంబు ను కలహంబులలో దెబ్బలు దగిలియు, నీటంబోవుచు మునిగియు, [illegible] హాసంబులనుండి పృథివ్యగ్రతా దున్నత ప్రదేశములనుండి పడియు సందులలో గొంతు[illegible]పుండి యుద్ధంబు సేసియు, పురుషులెందరు, అకా లమరణంబు నొందుచున్నారో మనమాలోచింపవలసినది యేమైయు న్నది.

[illegible]కాలమరణములు వృద్ధిచేయుండలదుకొనినవారికి దానివిషయ మై మనమాలోచించి చెప్పవలసిన దెంతమాత్రమును లేదు.

ఈ మనపెద్దలును మనశాస్త్రములును, విధవలకు వివాహములు [illegible] కుండనే చేసిరిగాని చెడిపోవుదానిని, ఉరితీయుమని గాని శిశువులన చంపుమని గాని విధించియుండలేదే.

ఒకానొక దుష్ప్రవర్తనగల విధవకు పురుషసాంగత్యము వలన గర్భమాయెనేని దానికి జాతిమాత్రమే పోవునని తెలిసియుండగా మందులు దినుటకుగాని తానుచచ్చుటకుగాని శిశువుంజంపుటకుగాని యావశ్యకమేలేదు ఆచెడిపె ప్రాణముకంటె జాతియెక్కువగా దలంచునేని ఆపనులు చేసినంతమాత్రముచేత దానికిస్వర్గము కలుగునా. పెద్దము కలుగునా, నలుగురువినినంతోషింతురా ప్రాణముపోగొట్టుకొనినదానికంటె జాతినుండి వెలువడుటయెక్కువకష్టమా జాతిభ్రంశమాత్రమున కెజడిసి యీకృత్యములు చెడిపెలు సేయుచున్నారనుట కవకాశములేదు.

నీతిచెడి వ్యభిచార మెట్లు చేయుచున్నారో యట్లే యీదుష్కృత్య

లను చేయుచున్నారని నమ్మవలయును.

దొంగతనము, జంతుతనము, నరహత్య అసత్యవాదము, మొదల నేరములే కారణము వలనలోకములోన విచ్ఛిన్నముగా నెల్లప్రభు ములయందును జరుగుచున్నవో అటువంటికారణములే శిశుహనన ములను గలిగియుండును గాని మరియొకటి కాదు.

నరేకాని ఒకవేళ ఒకానొకదెనుమగడు దేశాంతరముపోయి రెం మూడు సంవత్సరముల వరకు రాకుండెనేని మధ్యకాలమున పురుష సంసర్గము వలనగర్భిణియగునని తలంతము అప్పుడుఅది సునివిధవావలెనైనా చేసుకొనవలయును లేదా కులమైనాపోగొట్టు నవలయును మగడు బ్రతికియుండి వృత్తాంతము తెలియుచుండగా దను ఇతరునివివాహము చేసుకొనవచ్చునని శాస్త్రములు కపార్థ ము చేసినసిద్ధాంతకర్తలైనా యొప్పికొనరు అట్టి సమయమునమందు ప్రాకులదినమ్ము కానుపచ్చుటలీసువుమజంపుటకువిమంచివా? కులము [illegible] తలిదాతాని యాలోచింపవలయును కులమును పోగొట్టుకొనుటయే మంచిదని తెలకతప్పదు గావు: విచారించగా హానివాదులకు గారణము విధవలకు వివాహములేకుండుటయున ప్రమునకువ్వుటయొక్క నాటికికాగువారివారి అవివేకమేకారణము [illegible]లకు పునర్వివాహములేకపోవుట కన్యాశుల్కములకుకొం [illegible]పుత్రులకు అనురాగాంతము వివాహములేకపోవుటయును హేతు అని చెప్పుట సయుక్తికము కాదు.

[illegible]దేశముయొక్క స్థితిని బొత్తిగా మెరుగనివారే అట్లు చెప్పవల

[illegible]దేశములో పెక్కుతరగతులశూద్రులలో విధవావివాహము [illegible]డ చేయుచున్నవి వారిలో కన్యాశుల్కములు బొత్తిగాలేవు సరి [illegible]ల్లిండ్రికు వి.శేషధనమును కట్నమిచ్చుచున్నారు అనువిల్లకు [illegible]రుగాని యల్లుండ్రు దొరుకుట మిగుల కష్టముగా[illegible] [illegible]గాదూరుధనములుగల గొల్లకులగవాకలివాండ్రలో [illegible]వ్యకాని గానివివాహములు చేయుచుండ సున్నారు

రు ఉత్కృష్టవర్ణములలో నయితము కామయుద్ధిగివృద్ధులైనవారును మ
రిగొన్నిలోపములు గలవారును కాచిపోయినట్లు దిక్కు-గాసంధులకొ
రకు ధనమువెచ్చముచేసి వివాహములు చేసుకొనుచున్నారు.

కానిసాధారణముగా అట్లుజరుగుటయేలేదు వయిగాకొందరుత
ల్లిండ్రికి కష్టములిచ్చుచున్నారు.

బ్రాహ్మణులలోను గొందరు కోమటులలోను మాత్రము వివా
ములులేని వయసుచెల్లినపురుషులు కానబడుచున్నారుగాని యితరవ
ర్ణములయందు పెండ్లిగానిమగవాండ్రు కానరారు వయిగానమర్త్యా
దినపిమ్మటనుగూడ చాలకాలము వరకువివాహములులేని స్త్రీలనేకులు
న్నారు.

పయిరెండువర్ణములలోను వారిదరిద్రస్థితులనుజూచియు దుష్టవ
ర్తనలనుజూచియు నెవ్వరునుపిల్లనిచ్చుటకు సమ్మతించనందుననే అక్క
డక్కడ వేయింటికొక డట్టివాడుగానం బడుచున్నాడు.

మరియునింకొక హేతువుగలదు ఒకభోగముదానినైనను ఒకచెడ్డ
పెనైనను మరిగి ఒకానొకడు బుద్ధిపూర్వకముగా వివాహముమానుకొ
నుచున్నాడు.

ఇంతియకాక స్త్రీలకనేక వివాహములు నిరాతంకముగా గలిగి
యున్న కొన్నియుత్తరదేశములలో స్త్రీలనువెలకొలది సొమ్ముబోసి
కొనునాచారమున్నదని మనచెవులతో వినుటలేదా అచ్చటరండలుదొ
రకనందువనాయేమి.

౧౦ విధవలనుజూచి సభర్తృకలు చెడుచున్నారనుమాట ఎంతవి
రుద్ధముగానైనన్నది.

మిధునకర్మానుభవములేని విధవలకు మిధునకర్మానుభవము గలస
భర్తృకలుగురువులు గావలయుగాని యనుభవములేనివారు అనుభవ
ముగలవారికి గురువులగుట యెచ్చటనుగానము.

ఈస్త్రీపునర్వివాహములేనందున దేశమునకు గలుగులాభములెన్ని
యని వక్కాణించుటకు మనుష్యమాత్రుడైనవాడుశక్యమేకాదు.

అయినను నాకిప్పటికి దోచినంతవట్టువివరించెదను.

౧౧ మనపూర్వికులను బుద్ధిహీనులని నిందించిమనబుద్ధిమత్త్వమును మెచ్చుకొనుచు స్త్రీలకు పునర్వివాహములు సేయించి జనసంఖ్యఅతిశయించునట్లు కావింపనేర్తుమేగాని ఈమహాభూతములకు ఎక్కువసారమునుగానిమఱికొన్నిమహాభూతములనుగాని సృజియింపనేరము.

జనసంఖ్య అతిశయించిన కొలదిమహాభూతముల సారమునుభగవంతుము హెచ్చించునను నమ్మకమైనా లేశమును లేదు-

నిన్న మొన్నటి రెండు సంవత్సరముల కటువునకు ఇదివరకున్న దనలేఅన్నములేక క్షుత్పీడితులై మలమల మాడినది మనకన్నులతో చూచినదేకదా ఇక జనసంఖ్య ఎక్కువయయ్యెనని యేమిచెప్పవలయును,

మాటిమాటికి అన్యదేశముల వారిదేశమునకు వాణిజ్యాదులకొరకు వచ్చియిచ్చటనే నివసించుటచేతను ఇచ్చటివారితరదేశములకుబోవుటనిషిద్ధ గుటచేతను దేశజనులు సాధువులుగాన యుద్ధములులేకుండుటచేతను ఇదివరకేయీదేశము జనాకీర్ణమయియున్నది మనమెరిగినదే.

ఈదేశమునందు ఉత్పన్నములగుగు నిజములనుగాని పంటలనుగాని ఓషధులనుగాని ఇతరదేశములవారెత్తుకొని పోగామిగిలినదే మన అనుభవమునకు రాదగియున్నది.

ఎప్పటికిని ఒత్తుగానున్న పయిరునందు ఒకొక్కమొలకను పట్టి చూచితిమా బలహీనమయియుండును పలచగానున్నప్పుడు దుబ్బుకట్టిబలిష్టమయియుండును.

మరియు జనాకీర్ణమయియున్న చోట రోగములతిశయింపక మానవు ఇదివరకే పూర్వములేని విషూచిమొదలగు రోగములుమనదేశమున వ్యాపించియున్నవి.

జనులెచ్చట మూగియుందురో అచ్చటనే అసత్యదంభ చౌర్యవ్యభిచారాదులు ఎక్కువగానుండును-

పశువులమేత కాధారముగానున్న బీటినేలలుదున్నవలసివచ్చెనుగాన మేతకుబీటినేలలేక పశువులునశించి సేద్యములేకపోవును

అనవసరముగా క్రొత్త యిండ్లుగట్టవలసివచ్చునుగాన యిండ్లుగట్టుకొనుటకు ద్రవ్యము లేకపోవును.

గనుక ద్రవ్యమును సంపాదింపవలసినందున యింటిముందర్వట కగను లేలేకపోవును.

ఇదివరకు అన్యదేశములవారిచేత నాశ్రయింపబడుచున్న యీదేశము ఇతరదేశముల నాశ్రయింపవలసివచ్చును.

కాబట్టి దేశమింతకంటె జనాక్షీణమగుటకు నేమియున్నది మనకెంతనష్టకారియగునో బుద్ధిమంతులు విచారించుడీ.

౧౧ బీజములూడ్చి ముక్రాళ్లుగట్టిన వృషభంబులును పిత్తులుదివిచియ గాడిపిదాడిలుగట్టిన గుఱ్ఱంబులును, ఆలానమున బంధించి అంకుశమున వశపఱచిన యేనుగులును కొన్ని కార్యములకు మనకు ఎట్లావశకములై యున్నవో అట్లే కామంబులడచికొని కనిపెంచుటలు లేనిస్త్రీలును కొన్ని గృహకృత్యంబులకు మనకు గావలసియున్నాగనుట నిక్కము వేయువగపాల ఋనము విధవతో బుట్టువునకు సమానము గాదను పూర్వోక్తి నిక్కమే.

విధవలవలన ఈదేశము వారు పొందుచున్నయుపకారములను నేను వేరే చెప్పవలయునా వారివారి మనస్సులకే చక్కగా దెలిసియున్నయదియే.

౧౨ స్త్రీలుస్వభావముగా అబలలయినను కామమునడచికనిపెంచుటలు లేని విధంతవులలో నెందరుపురుషులకంటె గాడనెక్కువ బలము కలిగియున్నారో మనము చూచుటలేదా.

౧౩ ఎన్నికాపురములకు విధవలు నిర్వాహకురాండ్రై యున్నారో మనము సగము సువాసినులు మాత్రమే కలకొన్ని యిండ్లలో విధవల యక్కర యెంతగానుండుచున్నదో చూడుండీ.

లోకములోనుండు వారందరును సువాసినులై యుండిరేని పరాధీనలైనవారిని యెవరిని పిలిచి మన అక్కర తీర్చుకొనగలము అట్టి అక్కరంలో కొన్ని పురుషులచే సాధ్యములైనను కొన్ని స్త్రీలే చేయవలసియున్నవి.

జీతములిచ్చి పోషణములనుబెట్టి. చేయించుకొనదగినవారేయనేకు లున్నారు వారలకందరికి తలలు జెడి యిండ్లంబడి యున్నవిధవలేగతి యగుటసామాన్యముగా జరుగుచున్నదేకాని క్రొత్తగా చెప్పనదికాదు

౧౪ కొన్ని దేశములలో విధవలు పొలముపాటుసయితము చేసికు టుంబములను భరించుచున్నారు.

౧౫ పురుషబంధువులు లేని యనేకులకు పిండక్రియలు సేయుటకు విధ నవలేగతియైయున్నారు.

భార్యలులేని యనేకులగు ముసలివాండ్రకు కుంటివాండ్రకు గు డ్డివారికి దీర్ఘరోగులకు సమీపబంధువులగు విధవలేదిక్కవుచున్నారు ఏ యింగుగు పోవువారిని యాపనులు చేయుమనిన చేతురు.

౧౬ తమసద్వర్తనముతో గూడిన స్వప్రయాసమువలన వేలకొలది సొమ్ముపోగుచేసి, కూతుండ్రు, అల్లుండ్రు మొదలగువారికిచ్చినవిధవ లెందరులేరు తీర్థసేవలకు బ్రాహ్మణసంతర్పణలకును బ్రహ్మోద్యాపన ములకును దేవాలయములు మొదలగుపుణ్యకార్యములకును తమసొమ్ము వెచ్చముచేసిన విధవలెందరులేరు దుర్వృత్తియందు వినియోగపరిచి న ఒకానొక చెడుముండనే కొనియాడవలెనా.

కావున ఈచెప్పంబడిన హేతువులేకావు విచారించిననింకను ఎన్ని హేతువులున్నవి బుద్ధిమంతులై తెలిసికొన నేర్చువారికి ఇవియే చాలును లేదా యికనేనుకోటి హేతువులు చెప్పినను వారిమనసునకెక్కనే యెక్కవు.

ఒకవిషయమందైనను మనపూర్వులకంటెను మనమెక్కువబుద్ధిమం తులముకాము.

కొన్నిసంగతులనుబట్టి చూడగా ఈవిధవావివాహములు సేయ యత్నించువారలకు వేదశాస్త్రములయందంతగా ప్రామాణ్యబుద్ధి లేనట్లే తోచుచున్నది.

అయినను వేదశాస్త్రపురాణాదులయందు విశ్వాసము గలవారికి ప్రతిపక్షులుచెప్పునది నిజమేమోననెడు భ్రాంతికలుగవచ్చునుగాన అట్టి భ్రాంతినినివారణము సేయుటకై స్త్రీపునర్వివాహమును నిషేధించెడు

కాబట్టి మనకు వేదశాస్త్రపురాణములు మూడును ప్రమాణములై యున్నవనుట నిశ్చయము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ

రాజమహేంద్రవరమునుండి వచ్చెడి వివేకవర్ధనియను పత్రికయందును మరికొన్ని సువిద్యావాదనియు అశాస్త్రములందు గొన్నిటఁ బూతకూతలున్నవనియు అవిచదివినవారు చెడిపోదురనియు వ్యర్థముగా దేవాలయములు మొదలగువానికి మనవారు అర్థవ్యయము జేయుట మంచిదికాదనియు విధవామదనసదనకండూతి నివారణార్థమై వెచ్చముసేయుట సౌభాగ్యకరమనియు మనపెద్దలు వ్రాసిన గ్రంథములయందున్నవి తెలిసి తెలియనికూతలనియు నేమేమో వ్రాసియున్నారు.

ఈసంగతులన్నియుఁగాక స్త్రీపునర్వివాహనిర్వాహకులకు మన వేదశాస్త్రములయందు అంతగా నమ్మకమున్నట్లులేదు.

అయినను వేదశాస్త్రపురాణములు ప్రమాణములని నమ్మియున్నవారికైనను బ్రతిపత్తులు చెప్పనదినెక్కమేమోనని భ్రాంతికలగవచ్చునుగాన ఆభ్రాంతిని నివారించుకొరకు స్త్రీపునర్వివాహమును నిషేధించువచనములను ముందుగనపరిచి అటుమీదట ప్రతిపత్తులవిధాయకశాస్త్రమున్నదని వ్రాసినయంశములను చిన్నబుద్ధికిప్పటికి దోచినమట్టునకు ఖండించుచున్నాడను.

శ్రీరస్తు

స్త్రీపునర్వివాహనిషేధమునుగూర్చి కనుపరచవలయు శాస్త్రమెట్టి యంశములుగలదిగానుండవలయుననిన.

౧ స్త్రీలకుం బునర్వివాహము సేయరాదు. అనియు.

౨ స్త్రీలకుం బునర్వివాహముజేసినందున దోషమువచ్చుననియు.

౩ స్త్రీలకు బునర్వివాహముచేసినందు నరకముగలుగును అనియు.

౪ స్త్రీలకు బునర్వివాహము సేయకుండుట మేలనియు

౫ స్త్రీలకు బునర్వివాహము లేకున్న బుణ్యమనియు.

౬ స్త్రీలకు బునర్వివాహము లేకున్న స్వర్గము వచ్చుననియు.

౭ స్త్రీపునర్వివాహములు జరుగుచువచ్చిన పూర్వయుగములయం

నైనను అసిగ వాచారము కాదనియు.

౯ స్త్రీపునర్వివాహము కలియుగమునందు బొత్తిగా నిషిద్ధమనియు

౯ స్త్రీపునర్వివాహము ఈయుగంబునపూర్వమెప్పుడును ఏదేశము నందును జరగలేదనియు.

౧౦ స్త్రీపునర్వివాహము ఈయుగమునపూర్వమునుండి జరగకుండు టంబట్టి యిప్పుడాచరించుట దోషాపాదకమనియు.

౧౧ స్త్రీపునర్వివాహము కులభ్రంశమును జేయుననియు.

౧౨ స్త్రీపునర్వివాహమునకు విధానమేర్పడియుండలేదనియు.

ఈపం(డెండంశములకు వేదశాస్త్రపురాణాది (ప్రమాణంబులచేత వలయు.

మొదటిది స్త్రీపునర్వివాహముకూడదనినందునకు.

యజుస్సు శ్రుతి ౬ కాండ — యదేకస్మిన్ యూపే ద్వేరశనే పరివ్యయతి తస్మాదేకో ద్వే జాయేవిందతే యన్నైకాంరశనాంద్వయోర్యూపయోః పరివ్యయతి తస్మాన్నైకాద్వౌపతీవిందతే

దీనికి అర్థము ఏ కారణమువలన ఒకయూపస్తంభమునకు రెండురశనలు కట్టవచ్చునో ఆ కారణమువలన ఒకపురుషుడొక్కపురుభార్యలను పొంద వచ్చును ఏకారణమువలన ఒకరశనకు రెండు యూపములు కూడవో ఆకారణమువలన ఒకస్త్రీ యిద్దరుపతులను పొందరాదు దీనితాత్పర్యము చక్కగాగ్రహించినయెడల స్త్రీలకుపునర్వివాహము కూడద నిస్పష్టమగుచున్నది.

ఋగ్వేద(బ్రాహ్మణ ము. (శ్రుతి — తస్మాదేకస్య బహ్వ్యోజాయాభవంతి నైకస్యై బహవస్సహపతయః

దీనిఅర్థముఒకనికనేకభార్యలు గల్గుదురుఒకస్త్రీకనేక పతులుగలుగరు ఇది బుద్ధిమంతులు విచారించిరేని స్త్రీపునర్వివాహము కూడదని వెల్లడియగుచున్నది.

మనుస్మృతి ౯ అధ్యాయము ౬౫ శ్లోకము. — నోద్వాహికేషుమంత్రేషు। నియోగఃకీర్త్యతేక్వచిత్।నవివాహవిధావుక్తం। విధవావేదనంపునః॥

స్వసిద్ధాంతమును తదేమోకాంతా స్త్రీమును పొందుగనవరించి ప్రతివ
తులు స్త్రీపునర్వివాహము విషయమై చేసినసిద్ధాంతమును నాబుద్ధికి
స్ఫుటికిదోచినంత మట్టునకు ఖండించుచున్నాడను.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీరస్తు.

వేదములు శాస్త్రములు పురాణములు ప్రమాణములుగాగొని ఒకయంశము మంచిదా చెడ్డదాయని మనము విచారింప వలయును.

ఈశ్వరోక్తముగాన వేదము ప్రమాణమైనను శాస్త్రములు పౌరుషేయములుగదా యెట్లు ప్రమాణములు గావచ్చునని శాస్త్రములను జేసిన ఋషులు వేదమునందే కొనియాడబడియున్నారు గాన శాస్త్రములును ప్రమాణములే.

శాస్త్రములను జేసిన ఋషులు వేదమునందు కొనియాడబడియున్నారనుటకు ప్రమాణములు.

యజుస్సంహిత – శ్రుతి – యద్వైకించ మనురవదత్తద్భేషజమ్.

ఇందు మనువు వర్ణింపంబడియున్నాడు.

అరుణములు ॥ శ్రుతి॥ సహోవాచ వ్యాసః పారాశర్యః.

ఇందు వ్యాసుండు గొనియాడంబడి యున్నాడు.

శ్రుతి – కౌశికాయనిర్ఘృత కౌశికాద్ఘృతకౌశికః పారాశర్యాయణాత్పారాశర్యాయణః॥ పారాశర్యాత్పారాశర్యాజాతూకర్ణ్యాత్.

ఇందు కౌశికుడు మొదలగువారు వర్ణింపబడియున్నారు.

యజుస్సంహిత॥ శ్రు॥ ఋషయో వా ఇంద్రం ప్రత్యక్షం నాపశ్యన్ తం వసిష్ఠః ప్రత్యక్షమపశ్యత్.

ఇందు వసిష్ఠుడెన్నబడియున్నాడు.

యజుస్సంహిత॥ శ్రు॥ అత్రిరదదా దౌర్వాయ ప్రజాం పుత్రకామాయ.

ఇందు అత్రి మొదలగువారు చెప్పబడియున్నారు.

శ్రుతి॥ అథహ యాజ్ఞవల్క్యస్య ద్వే భార్యే బభూవతుః॥

ఇందు యాజ్ఞవల్క్యుడు పేర్కొనంబడియున్నాడు.

శ్రుతి స్మృతులు ప్రమాణమ్ములైన [illegible] పురాణమ్ములెట్లు ప్రమాణములగుననిన.

మూడు హేతువులచేత పురాణములును ప్రమాణములని చెప్పవలసియున్నది.

౧ పురాణములు చెప్పిన వ్యాసుడు వేదవర్ణితుడగుటచేత.

౨ శాస్త్రములందు పురాణములను గ్రహించదగునని చెప్పుటచేత.

౩ వేదశాస్త్ర వ్యాఖ్యాతలగు మహాపురుషులు పురాణములను ప్రమాణములుగా పుచ్చుకొనుటచేత.

పురాణములను చెప్పిన వ్యాసుడు వేదవర్ణితుడయియుండుటకు.

యజుస్సు ఆరణములు ||శ్రు|| సహోవాచ వ్యాసః పారాశర్యః.

ఇందు వ్యాసులవారు వర్ణింపబడియున్నారు.

శాస్త్రములందు పురాణములను గ్రహించవలసినదని చెప్పియున్నందుకు

కణ్వస్మృతి | వైదికకర్మనిర్ణయమునందు — స్మృత్యుక్తం బాధమానోऽపి శ్రుత్యుక్తం పురాణోక్తమపి ధారావానసమాచరేద్విధానేనభక్తిశ్రద్ధాపురస్సరం ఇందు పురాణోక్తమును గ్రహించవలసినదని చెప్పియున్నది.

వేదశాస్త్ర వ్యాఖ్యాతలగు మహాపురుషులు పురాణములను ప్రమాణములుగా పుచ్చుకొన్నందుకు.

కృష్ణయజుర్వేదభాష్యము — భారతశ్లోకము — స్త్రీశూద్రద్విజబంధూనాం| త్రయీనశ్రుతిగోచరా| ఇతిభారతమాఖ్యానం| మునినాకృపయాకృతం| ఈశ్లోకమును భాష్యకారులవారు ప్రమాణముగా గ్రహించినారు ఇదిగాక మరికొన్ని శ్లోకములును గలవు.

పరాశర స్మృతివ్యాఖ్యానమున మాధవార్యులు

ఆదిత్యపురాణము| శ్లో|| ఊఢాయాః పునరుద్వాహం జ్యేష్ఠాంశం
గోవధంతథా| కలౌపంచనకుర్వీత భ్రా
తృజాయాంకమండలుం||

ఈశ్లోకము మాత్రమేకాక అనేకపురాణోక్త శ్లోకములను ప్రమాణములుగా పుచ్చుకొనియున్నారు.

తా । జీవనం సఫలం తస్యాః । యావరం సధవేత్పతిం ।

ఇందు ఏ స్త్రీ తె పెనిమిటి పోయినపిమ్మట బ్రతికియుండి మరల పెండ్లి చేసికొనకుండునో దాని బ్రతుకు పుణ్యయుక్తమయిన బ్రతుకని చెప్పబడియున్నది. గాన ఇందువలన స్త్రీ పునర్వివాహము చేసికొనకుండెనా పుణ్యము గలుగుననుట నిశ్చయము.

ఆరవది స్త్రీ పునర్వివాహము చేసికొనకపోయెనా స్వర్గము గలుగునని నందునకు

పరాశరస్మృతి — మృతే భర్తరి యా నారీ। బ్రహ్మచర్యే వ్యవస్థితా। సా మృతా లభతే స్వర్గం యథా తే బ్రహ్మచారిణః।

ఇందు పెనిమిటి పోయినపిమ్మట స్త్రీ బ్రహ్మచర్యము చేసినా బ్రహ్మచారులకు గలుగు స్వర్గము గలుగునని చెప్పబడియున్నది గాన స్త్రీలకుం బునర్వివాహము లేకుండినందున స్వర్గము గలుగునని యిందువలన స్పష్టముగా తెలియుచున్నది.

వ్యాఘ్రపాదస్మృతి. — నదీమాతసమం భర్త్రా। బ్రాహ్మణీ శోకమోహితా। ప్రవ్రజ్యాగతిమాప్నోతి। మరణాదాత్మఘాతినీ।

ఇందు సహగమనముకంటెను గూడ బ్రహ్మచర్యము మంచిదనియు అందువలన సన్యాసులకు వచ్చు స్వర్గము వచ్చుననియుం జెప్పబడియున్నది. గాన స్త్రీలకు పునర్వివాము లేకుండెనా స్వర్గము వచ్చుననుట స్పష్టము.

ఏడవది స్త్రీ పునర్వివాహములు జరుగుచు వచ్చిన పూర్వయుగములయందయినను అది సదాచారము గాదనినందునకు.

బృహస్పతి — ఉక్తో నియోగో మునినా। నిషిద్ధస్స్వయమేవతు। యుగక్రమాదశక్యోయం। కర్తుమన్యైర్విధానతః। తపోజ్ఞానసమాయుక్తాః। కృతత్రేతాయుగే నరాః। ద్వాపరే చ కలౌ నృణాం। శక్తిహానిర్హి నిర్మితా।

ఇందు కృతత్రేతాయుగములయందు తపోజ్ఞానసంపన్నులయినవారలు విధవలం బెండ్లియాడ సమర్థులైరనియు అది స్వతః నిషిద్ధమనియు ఈ యుగములయందు అట్లు జరిగింపజాలరనియు చెప్పబడియున్నది గానది

వలన పూర్వయుగములయందైనను ఇది సదాచారము కాదని తెలియు
చున్నది

మనుస్మృతి.—నోద్వాహికేషు మంత్రేషు । నియోగః కీర్త్యతే క్వచిత్ ।
నవివాహ విధావుక్తం విధవా వేదనం పునః ॥
అయం ద్విజైర్హి విద్వద్భిః । పశుధర్మో విగర్హితః । మనుష్యాణామపి
ప్రోక్తో । వేనే రాజ్యం ప్రశాసతి ॥

ఇందు విధవా వేదనము వైవాహికమంత్రములయందు గానరాదనియు వివాహవిధులయందును జెప్పబడియుండలేదనియు అది పశుధర్మమనియు దుష్టుడగు వేనుని ప్రభుత్వమందు జరిగినదనియు జెప్పబడియున్నది కావున కృతయుగమునందైనను విధవా వేదనము సదాచారము కాదని తెలియుచున్నది.

మనుస్మృతి యందు సాధారణముగా చాలామట్టునకు కృతయుగ ధర్మములనే వివరింపబడుచుండును ఇందుకు కృతేతు మానవా ధర్మాః అనుటయే ప్రమాణము కాబట్టి అట్టి మనుస్మృతి యందే విధవా వేదనమును మిక్కిలి నిందించియు జరుగుచున్నదానిని వదలివేయలేక యథావిధిగాని యుక్తురాలయిన విధవ జ్ఞాతివలన నొక పుత్రుని మాత్రము బడయవచ్చునని యు యథేష్టముగా కామముచేత నియమము విడిచి ప్రవర్తింపరాదనియు స్పష్టముగా జెప్పబడియున్నది కావున కృతాదియుగములయందును విధవా వేదనము సదాచారము కాదనుట నిశ్చయము.

ఎనిమిదవది స్త్రీపునర్వివాహము కలియుగమునందు బొత్తిగా నిషిద్ధమనినందుకు

క్రతుస్మృతి.—దేవరాచ్చ సుతోత్పత్తిః । దత్తా కన్యా న దీయతే । నయజ్ఞే గోవధః కార్యః కలౌ న చ కమండలుః ॥

ఇందు కలియుగమునందు ఇచ్చబడిన కన్య తిరుగా యీయబడదని చెప్పబడియున్నది కావున కలియుగమునందు స్త్రీపునర్వివాహము బొత్తిగా నిషిద్ధమని తేటపడుచున్నది.

ధర్మజ్ఞసమయము.—విధవాయాం ప్రజోత్పత్తౌ దేవరస్య నియోజనం

మను శ్లోకం — అయం ద్విజైర్హి విద్వద్భిః పశుధర్మో విగర్హితః॥ మనుష్యాణామపి ప్రోక్తో వేనే రాజ్యం ప్రశాసతి॥

విధవావేదనము వైవాహిక మంత్రములయందు గానరాదనియు, వివాహవిధులయందును చెప్పంబడియుండలేదనియు, అది పశుధర్మము నియు దుష్టుడగు వేనుని ప్రభుత్వమందు గలిగినదనియుం జెప్పబడియున్నది. విధవను జ్ఞాతికి నియోగించుట కూడను నిషిద్ధమని మనువుగారి స్పష్టమయినట్టి మతము గ్రహించవలసియుండగా విధవలకు స్వేచ్ఛకు వివాహములు చేసికొనుటకూడదని వేరే చెప్పవలయునా?

దీనివ్యాఖ్యానమునందు స్త్రీణామేకపతిత్వధర్మ మనాదిసిద్ధం। అనియు। నచ వివాహ విధాయకశాస్త్రే అన్యేనపుంసా సహపునర్వివాహోక్తః అనియు గనుపడుచుండుటచే. అట్టిదికూడదనుట స్పష్టము. రెండవది స్త్రీలకుం బునర్వివాహము చేసినందున దోషమువచ్చునని నందునకు.

మనుస్మృతి.—— న దత్వా కస్యచిత్కన్యాం పునర్దద్యాద్విచక్షణః। దత్వా పునః ప్రయచ్ఛన్హి ప్రాప్నోతి పురుషానృతమ్॥ అర్ధము, ఇవ్వనికన్యను దిరుగా యివ్వవచ్చును గాని యిచ్చినకన్యను దిరుగా ఇచ్చేనేని పురుషానృతమను దోషమును పొందునని చెప్పబడియున్నది. గాన పునర్వివాహము వలన దోషము వచ్చుననుట యిందువలన స్పష్టమగుచున్నది.

కూర్మపురాణము — మద్యపో వృషలీసక్తో వీరహా దిధిషూపతిః। అగారదాహీ కుండాశీ సోమవిక్రయిణో ద్విజాః। పతితాః॥ ఇందు దిధిషూపతి యనగా ద్వితీయవివాహస్త్రీని వివాహము చేసికొనినవాడని ప్రతిపక్షులమతమందును అర్థమగుచున్నది. అట్టిదిధిషూపతి పతితుడని చెప్పబడియున్నది. గాన స్త్రీపునర్వివాహమువలన దోషమువచ్చుననుట స్పష్టము.

కూర్మపురాణము——పరివేత్తా తథాహింస్రః। పరివిత్తిర్నిరాకృతిః। పౌనర్భవః కుసీదీచ తథా నక్షత్రదర్శకః॥ ఇందు పౌనర్భవుడనగా ద్వితీ

యవివాహస్త్రీకి పుట్టినవాడు. వాడుపతితుడని చెప్పబడియున్నది. కావ స్త్రీపునర్వివాహము వలన దోషము వచ్చుననుట స్పష్టము. లోహితస్మృతి—అక్షతాయాం క్షతాయాంచ। జాతౌపౌనర్భవౌ మతౌ। తౌచాపినిందితౌ పాపౌ। పుత్రాభాసా(వకీర్తితౌ। అకీర్తికారకౌబంధు। జనానాందూషితౌఖిలు। అతివైచ్యంగతౌ హేయౌ। ధర్మశాస్త్రవిదూషితౌ। పితృదోషైకజననౌ నయోగ్యాయస్యకస్యచిత్। ఇందుద్వితీయవివాహస్త్రీకి బుట్టిన పౌనర్భవులనేవాండ్రు। నీచులు। శాస్త్రదూషితులు। దోషైకజననులు। అకీర్తికారకులు। అయోగ్యులు। నని చెప్పబడియున్నది. కానస్త్రీపునర్వివాహమువలన దోషమువచ్చుననుటస్పష్టము.

మూడవది స్త్రీపునర్వివాహమువలన నరకము వచ్చుననినందునకు.

గరుడపురాణము.— ఛేదయంత్యతివృక్షాంశ్చ। వనారామవిధ్వంసకాః। పతితంతీర్థంపరిత్యజ్య విధవాశీలనాశకాః। భర్తారందూషయేన్నారీ। పరంమనసిధారయేత్। ఇత్యాద్యాశ్శాల్మలీవృక్షే। బధ్వాం తేబహుతాడనం। తాడనాత్పతితాక్రందూతాః। క్షిపంతినరకేమతాః ఇందుప్రతితీర్థాదులనువదిలించి విధవలశీలమును బోగొట్టువారిని వరకమునందుశాల్మలివృక్షమునబంధించి క్రిందబడువరకు దెబ్బలుగొట్టి యమదూతలు ఈడ్చుకునిపోదురని చెప్పబడియున్నది కానస్త్రీపునర్వివాహము నరకమునుగలుగజేయుననుటస్పష్టము.

నాల్గవది స్త్రీలకుంబునర్వివాహములేకుండుటమేలనినందునకు

యాజ్ఞవల్క్యస్మృతి.— మృతేజీవతివాపత్యౌ। యానాన్యముపగచ్ఛతి। సేహకీర్తిమవాప్నోతి। మోదతేచోమయాసహ॥

ఇందు పెనిమిటియున్నప్పుడుగాని చనిపోయినపిమ్మటగానీ యితరవరునిపొందకుండెనా ఇహపరములుగలవని చెప్పియున్నదిగాన దీనివలన స్త్రీపునర్వివాహము మానెనామేలని తెటపడుచున్నది.

అయిదవది స్త్రీలకుంబునర్వివాహములేనందునంబుణ్యముగలుగునినందునకు.

గరుడపురాణము.— ౧ ఉపకారాయ సాభర్తుర్జీవత్యేషా వ్రతి

కనియు స్త్రీపునర్వివాహమును ఆచరించుట దోషపాదకమని స్పష్టముగా దెలియుచున్నది

పదునొండవది స్త్రీపునర్వివాహము కులభ్రంశమును జేయుననియందునకు.

మనుస్మృతి.— కానీనశ్చ సహోఢశ్చ । క్రీతః పౌనర్భవస్తథా । స్వయందత్తశ్చ శౌద్రశ్చ షడదాయాదబాంధవాః ॥

ఇందు పౌనర్భవుడనగా మారుమనుము దానిబిడ్డ లేక మారుమనువు దానిమగను పిండదాయాదను లేని బంధువులని చెప్పబడి యున్నది. జాతినిర్ణయున్న మొదల దాయాదమేల లేకపోవును కాబట్టి యిందువలన స్త్రీపునర్వివాహము కులభ్రంశమును జేయుననుట నిశ్చయము.

దేవలస్మృతి.— ద్వితీయేన తు యః పిత్రా । సవర్ణాయాం ప్రజాయతే । అవావట ఇతి ఖ్యాతః । శూద్రధర్మోస్య జాతితః ॥

ఇందు రెండవపెండ్లి చేసుకొనిన యాడుదానికి బుట్టినవాడు శూద్రధర్మముగలవాడని చెప్పబడియున్నది కావున స్త్రీపునర్వివాహము జాతిభ్రంశమును జేయుననుట నిశ్చయము.

కూర్మపురాణము.— కులాలచిత్రకాన్నం చ । వార్ధుషేః పతితస్య చ । పునర్భువశ్ఛత్రికస్య । వ్యాధితస్య చైవ హి ॥

ఇందు పునర్వివాహస్త్రీని వివాహము చేసికొనినవాని యన్నము తినకూడదని చెప్పబడియున్నది. కావున స్త్రీపునర్వివాహము జాతిభ్రంశమును జేయుననుట దీనివలన తేటపడుచున్నది.

పండ్రెండవది స్త్రీపునర్వివాహము పరువిధాన మేర్పడయుండలేదనియందునకు. వివాహమునందు వరుడు చెప్పుచున్నాడు.

శ్రుతి.— సోమః ప్రథమో వివిదే । గంధర్వో వివిద ఉత్తరః । తృతీయో అగ్నిష్టే పతిః । తురీయస్తే మనుష్యజాః ॥

ఇందు మొదట కన్యను పొందువాడు సోముడనియు, పిమ్మట గంధర్వుడనియు దర్వాత అగ్నియనియు దుదకు మనుష్యుడనియుం జెప్పబడియున్నది.

హోమములు సోమాయజనివిదేస్వాహా గంధర్వాయజనివిదేస్వాహాగ్నయేజనివిదేస్వాహా అనియున్నవిగాని చనిపోయినపెనిమిటులు జెప్పబడలేదు కాబట్టి పునర్వివాహమునకు ప్రథమపతయే జనివిదేస్వాహా ద్వితీయపతయే జనివిదేస్వాహా తృతీయ పతయే జనివిదేస్వాహా యనియివ్వబడకొన్నికొత్తగా చెప్పవలసివచ్చుచున్నది కావున స్త్రీ పునర్వివాహమునకు విధానమేర్పడియుండలేదనుట స్పష్టము. యోక్త్రముగట్టునప్పుడు వివాహకాలమునందు ఈమంత్రము చెప్పుచున్నారు.

శ్రు|| — ఆశాసానా సౌమనసమిత్యాహ మేధ్యామేవైనాం కేవలీం కృత్వా । ఆశిషా సమర్ధయతి అగ్నేర్గను వ్రతా భూత్వా సన్నహ్యే సుకృతాయకమిత్యాహ । ఏతద్వై పత్న్యై వ్రతోపనయనం తేనైవైనాం వ్రతమ ఉపనయతి యోక్త్రముగట్టుటయే స్త్రీలకుపనయనము.

అట్టి ఉపనయనములేనివివాహ మిదివరకు లేదు ఇక ముందు స్త్రీ పునర్వివాహములుచేసెడి యెడల రెండుమూడుసార్లు ఉపనయనముకూడదు గాన మానవలసివచ్చును కావున దీనివలన స్త్రీపునర్వివాహమునకు విధానమేర్పడి యుండలేదనుట స్పష్టము.

ప్రతివివాహమునందు సుకన్యాం కనకసంపన్నాం । సర్వాభరణభూషితాం । అనిచదువుచున్నారు ఇకపునర్వివాహములు చేసెడి యెడల దీర్ఘవైధవ్యసంపన్నామ్ సర్వాభరణవర్జితాం। అనిచదువవలసివచ్చును.

కాబట్టి యీ మొదలగు అనేక హేతువులవలన స్త్రీపునర్వివాహమునకు విధానమేర్పడియుండలేదనుటకు లేశమును సందేహములేదు.

ఇకను స్త్రీపునర్వివాహము శాస్త్రసమ్మతమని చెప్పెడివారు ఎట్టి శాస్త్రమును గనపరచవలయునో విచారింతము

౧ స్త్రీపునర్వివాహముసేయవచ్చుననియు.

౨ స్త్రీపునర్వివాహమువలన దోషములేదనియు.

౩ స్త్రీపునర్వివాహమువలన కులమునకుబాధలేదనియు.

౪ స్త్రీపునర్వివాహముకలియుగనిషిద్ధము కాదనియు,

౫ స్త్రీపునర్వివాహ మెప్పటికినిసదాచారమనియు.

బాలికాక్షతయోన్యాశ్చ | వరేణాన్యేన సంస్కృతిః | కన్యానామసవర్ణానాం | వివాహశ్చ ద్విజాతిభిః

ఇత్యాది.—ఏతాని లోకగుప్త్యర్థం కలేరాదౌ మహాత్మభిః నివర్తితాని కార్యాణి వ్యవస్థాపూర్వకం బుధైః ||

ఈశ్లోకములయందు అక్షతయోనికల పునర్వివాహము పూర్వయుగములయందున్నప్పటికిని ఈయుగమునందు బొత్తిగా నిషిద్ధమనట్టు స్పష్టముగా చెప్పబడియున్నది.

ఆదిత్యపురాణము.—ఊఢాయాః పునరుద్వాహం | జ్యేష్ఠాంశం గోవధం తథా | కలౌ పంచ న కుర్వీత | భ్రాతృజాయాం కమండలుం ||

ఇందువివాహితయువతికి గా వివాహము కలియుగమునందు కూడదని చక్కగా చెప్పబడియున్నది కాబట్టి దీనివలన స్త్రీపునర్వివాహము కలియుగంబున బొత్తిగా నిషిద్ధమని తేటపడుచున్నది.

తొమ్మిదవది స్త్రీపునర్వివాహము ఈయుగమున నేకాలమునందును ఏదేశమునందును జరగలేదనినందురు.

ఈయంశమును తెలుపుటకు విశేషప్రయాసము పనిలేదు అది యేమనగా స్త్రీపునర్వివాహము కలియుగమునందు పూర్వమేకాలమందును ఏదేశమందును జరగకయున్నదనియు ఆచారముగా నుండలేదనియు ఇప్పుడుక్రొత్తగా దానిని యంగీకరించుట మేలనియు ప్రతివాదులవాదమైయున్నందునను నిజముగామనము చదువుచువచ్చిన విక్రమార్కచరిత్రము చంద్రగుప్తచరిత్రము భోజచరిత్రము ప్రతాపరుద్రచరిత్రము మార్కంటిచరిత్రము కృష్ణరాయచరిత్రము. ఈమొదలగుపూర్వచరిత్రములవలననేమి అప్పయదీక్షితులవారికథ మొదలగు మనమువినుచున్నకొన్నికథలవలననేమి పూర్వప్రభువులు వ్రాయించినకొన్ని నవీనచరిత్రగ్రంథములవలననేమి సర్వదాయీదేశమందు స్త్రీపునర్వివాహము లేనట్టేనమ్ముచున్నాముగాన స్త్రీపునర్వివాహము పూర్వకాలమందుగలదా లేదాయని విచారించవలసినప్రసక్తి తోచలేదు.

పదియవది పూర్వాచారములేని పనిజరిగించుట దోషాపాదకమనినందురు.

ఆపస్తంబస్మృతి — శాఖాంపుండ్రం| తథామాత్రం| సమయాచార మేవచ పూర్వైరాచరితం తథా | యస్తథా పతితోభవేత్ |

ఇందు సమయాచారమనగా పెద్దలేర్పరచిన కట్టుబాట్లు అది పూర్వికులాచరించినట్టు యాచరించవలయు గాని మరియొక విధముగా నాచరింపరాదనియు అట్లాచరించిరి మా పతితులమగుదురనియుం జెప్పబడియున్నది.

యాజ్ఞవల్క్యస్మృతి.— గణద్రవ్యం హరేద్యస్తు | సంవిదం లంఘయేచ్చయః | సర్వస్వహరణం కృత్వా | తం రాష్ట్రాద్విప్రవాసయేత్ |

పెద్దల యేర్పాటును మీరినవాని యావద్ద్రవ్యమును రాజుహరించి వానిని దేశమునుండి వెడలగొట్టవలయునని చెప్పబడియున్నది.

మనుస్మృతి — నిగృహ్య దాపయేచ్చైనం | సమయవ్యభిచారిణం చతుస్సువర్ణాన్ షణ్నిష్కాన్ | శతమానంచ రాజతం |

పెద్దలయేర్పాటును మీరినవానికి విధింపవలయు దండుగనును గూర్చి యిందు చెప్పబడియున్నది.

స్మృత్యంతరము — అవశ్యపితురాచారం.

పెద్దలయాచారమవశ్యానుష్ఠేయమని యిందు చెప్పబడి యున్నది.

గర్గస్మృతి — సర్వాగమానామాచారః | ప్రథమః పరికల్పితః |

సమస్త శాస్త్రములకును ఆచారము మొదటిదని యిందు చెప్పబడి యున్నది. (శ్లో: ౧౦.

శంకరాచార్యులు.— యద్యపి సిద్ధం లోకవిరుద్ధం నాదరణీయం నాచర

శాస్త్రసిద్ధమయినప్పటికిని యాచారములేనిపనిని యాదరింపరాదు, ఆచరింపరాదని యిందు చెప్పబడియున్నది.

మనుస్మృతి.— యస్మిన్ దేశే య ఆచారః పారంపర్యక్రమాగతః | శ్రుతిస్మృత్యవిరోధేన సదాచారస్స ఉచ్యతే |

ఇందు ఏ దేశమందు ఏ ఆచారము పారంపర్యముగా వచ్చుచున్నదో ఆ దేశమందు ఆయాచారము శ్రుతిస్మృతులకు విరోధముగా నుండదేని యది సదాచారమని చెప్ప బడియున్నది.

కాబట్టి వీనివలన విచారింపగా యెన్నడును ఈ దేశమం దాచరింప

[illegible] పురుష సాంగత్యమే నిమిత్తము చేత నేః లేకపోవుటయే
కాలమని చెప్పినట్టయిన పెనిమిటితో కలహించిన స్త్రీ కూడనావు
నర్వివాహము చేసుకొనవచ్చునని చెప్పవలసివచ్చును వేరు వేరు కాల
ములని చెప్పితిమా పురుషునకు సమకాల బహువివాహములు గ
లవుట వివాహములేక కాలమునకు జరిగినవనియో లేక యేకము
హూర్త మందే బహుస్త్రీలతో సాంగత్యము చేయుచున్నాడనియో లే
క యేకకాల మందే యీ పురుషునకు అందరును భార్యలని వ్యవహరిం
పబడుట చేతనో విచారింపగా యుక్తి కాదు ఎందువలననగా ఒక
సంవత్సరమునందు ఒకదానిని పెండ్లి జేసి కొనితరువాత సంవత్సరమం
దు మరియొకదానిని పెండ్లి యాడె నేని యీ యిద్దరును జీవించియున్న
ప్పటికి అవి సమకాల వివాహములు కాకపోవలసివచ్చును రెండవదియు
కాదు ఏలననగా ఏ పురుషుడును సమముహూర్తమున నే బహుస్త్రీల
ను భోగింపనేరడు మూడవదియు కాదు ఏవరుసైన ఒకతె పోయినపి
మ్మట మరియొకదానిని వివాహము చేసికొనె నేని చనిపోయినదియు బ్రతి
కియున్నదియు ఏకకాలమందే యా పురుషుని భార్యలని వ్యవహరింపబ
డుచున్నారు ఎట్లనగా దేవదత్తుని ప్రథమభార్య ద్వితీయ భార్యకంటె
గుణవంతురాలయి యుండెను ఈ మాటయందు తప్పేమియున్నది. ఇం
కను సూక్ష్మ విచారము చేసితిమా యీ సమకాల భిన్నకాలముల నే
మాటలకు యేమాత్రమును ఈ వివాహ విషయమునందు సంబంధమే
కానరాదు

పురుషులకు సమకాలమందే బహువివాహములు కూడుననియు స్త్రీ
లకు భిన్నకాలములయందు బహువివాహములు కూడునని ప్రతివక్తలు
చెప్పినట్లు వేదములయందే యున్నదనుట. నిజమయిన యెడల శాస్త్రము
లయందెక్కడనయిన యీ యర్థమును చక్కగా ఋషులు పరిష్కరిం
పనే పరిష్కరింతురు. వయిగా పూర్వయుగములయందు విధవావే
దనము అనగా జ్ఞాతిని నియోగించుట కూడను పశుధర్మమని యెంచ
బ్బునది ఉదీర్ష్వనారి మొదలగు యీ క్రింద వ్రాయంబడి యెడిమం

త్రము ప్రత్యక్షము (మధ్యమపురుష) గానున్నందున విధిగాకపో యినను హస్తగ్రాభదిధిషువనుచనిపోయినవాని జ్ఞాతిని నియోగించు టకు కొంతమభ్యనుజ్ఞయిచ్చుచున్నందున తపోజ్ఞానసంపన్నులయి నకృతాదియుగములయందలి మహాపురుషులలో కొందరుమాత్ర మా యాచార మొకొంతకాలమువర కవలంబించిరిగానియిప్పుడు ప్రతిప క్షులు తెలియజేయుచున్న సమకాలభిన్నకాలములనేడిస్వకపోలకల్పి తయుక్తిసామర్థ్యమువలనగాదు.

ఉదీర్ష్వనార్యభి జీవలోకమితాసుమేతముప శేషఏహి। హస్తగ్రా భస్య దిధిషోస్త్వమేతత్పత్యుర్జనిత్వమభి సంబభూథ,

(౧) ఈ శ్రుతిప్రత్యక్షము (మధ్యమపురుషము) గానమంత్రముగా నివిధికాదు కాబట్టియందలి యర్థమెట్లుండినను ప్రయోజనములేదు.

(౨) ప్రతిపక్షులుచెప్పినట్లే యెల్లవిధములను పునర్వివాహము చేసికొనవచ్చునని యీశ్రుతి చెప్పినట్లయిన హస్తగ్రాభస్య యను పదమునకును పత్యుః అనుపదమునకును సార్థక్యముబొత్తిగా లేదు అదేమనిన దిధిషోర్జనిత్వమభిసంబభూథ అనియుండినచాలును మరి యేమనిన హస్తగ్రాభస్య। మున్నుపెండ్లాడిన వానిసంబంధియగు న దిధిషోః దిధిషువనుపేరుగల। పత్యుః। పెనిమిటికి జనిత్వం। భా ర్యాత్వమును। అభిసంబభూథ। పొందుమా। ఇట్లర్థము చేసిన యె డల చనిపోయినవానిభార్య జ్ఞాతికిని యుత్తరాలుకావచ్చుననునర్థము స్పష్టమగుచున్నది.

శ్రు॥ ఇయంనారీ పతిలోకం వృణానాని పద్యత ఉపత్వామర్త్యప్రే తంవిశ్వంపురాణమను పాలయంతీ।తస్యైప్రజాం ద్రవిణంచే హధేహి

ఈమంత్రమును విధికాదు పయిన వ్రాసినమంత్రమును ఇదియును మృతభర్తృకను జ్ఞాతికినియోగించుట కభ్యనుజ్ఞనుతెలుపుచున్నవి యే గాననిందువిషయమయి మిక్కిలివ్రాయవలసినదిలేదు. ప్రతిపక్షులు స్త్రీపునర్వివాహవిధులుగా రెండధర్వణశ్రుతులనువ్రాసియున్నారు. అవి స్త్రీపునర్వివాహ మునువిధించుచున్నవనుట పరిహాసకారణము.

౬ స్త్రీపునర్వివాహమునకువిధానమేర్పడియున్నదనియు.

ఈయారంభములకుదగిన శాస్త్రముగనపరిచిరేని చాలునన్న నాకుం దోచుచున్నది అయినను ఇదివరకు ఈవిషయమై వ్రాయబడినప్రతిపక్షులలో నొక్కరును ఇందొక యంశమున కయినను దగిన శాస్త్రమునుగనపరిచిరని నేనునమ్మను కాని వారుకొన్ని స్మృతి శ్లోకములను గొన్ని శ్రుతులను తమకనుకూలములుగా నున్నవని భ్రమించి వానిని వ్రాసియున్నారు అందు మొదటిది స్త్రీపునర్వివాహము చేయవచ్చునని నందునకు ప్రతిపక్షులువ్రాసినది.

శ్రుతి యదేకస్మిన్ యూపే ఈశ్రుతివలన సమకాలమునందొక స్త్రీ పలువురు పతులను పొందరాదని అర్థము వచ్చుచున్నది. గాని భిన్నకాలములయందుకూడునని స్పష్టమవుచున్నదని ప్రతిపక్షులు వ్రాసినారు.

ఖండనము

౧—యూపస్తంభము పోయినపిమ్మట దానికిగట్టిన రశనను మరియొక యూపస్తంభమును గూర్చుట యేక్రతువునందును గానము

౨—దేశాంతర గతులైన మాత్రముచేత సమకాలమునందే స్త్రీయితరుని జేసుకొనవచ్చునని చెప్పుచున్న ప్రతిపక్షులు తామే సమకాలమందుకూడదని చెప్పనవకాశము లేదు.

౩—ద్రౌపది మొదలగు ననేకస్త్రీలు సమకాలమందే అనేకపతులు గలవారైరని భారతాది గ్రంథములయందు గనబడుచున్నది,

౪—సమకాలభిన్నకాలములని గానియూ అయర్థము వచ్చునట్టిగాని పదములుపయిశ్రుతియందు లేవు. కాబట్టి యీ నాల్గు హేతువులవలన నుపయిశ్రుతికి ప్రతిపక్షులు వ్రాసిన యర్థము అసంగతమయినట్టు నేను వేరే చెప్పనక్కరలేదు,

శ్రుతి—తస్మాదేకస్య బహ్వ్యోజాయాభవంతి। నైకస్యైబహవస్సహపతయః। గ్రహణం సహశబ్దస్య పర్యాయాద్బహవోధవాః స్యురితి ప్రతిపత్త్యర్థం। ప్రాజాపత్యవచస్తథా॥ పయిశ్రుతియు భాష్యమునందలి క్రిందిశ్లోకమును వ్రాసిశ్రుతియందుసహశబ్దమున్నదనియు ఆసహశబ్దమునకర్థము. భిన్నకాలములందు స్త్రీలకు బహుపతులుగలుగుదురని

వ్యాఖ్యాతలేవ్రాయుచున్నారు గానసిందువలనస్త్రీపునర్వివాహముసే యవచ్చుననియు ప్రతిపక్షులు చెప్పుచున్నారు

ఖండనము

౧—మంత్రవిధి నామధేయములందు ఇదివిధియా తదితరమాయని యాలోచింపవలయు. ఇదిమంత్రముగాని విధిగాదనినయందరును ఒ ప్పుకొనవలసినదే కావున ఈశ్రుతి స్త్రీపునర్వివాహమునువిధింపనేరదు.

౨—స్యుః అను పాఠముకూడనున్నది. అప్పుడీయర్థమునకే అవకాశ ములేదు.

౩— కులమువిడిచినవెడ్రిపెలకుపర్యాయమందు పతులనేకులున్నారు గాన అట్లుండుదురనిచెప్పినను చేసుకోవచ్చునని చెప్పినట్లుకాదు.

౪—కులస్త్రీలకే సమకాలమందే కొన్నినిమిత్తములచేత పునర్వివా హము కూడుననిచెప్పెడి వారికి భిన్నకాలములందు కూడుననిచెప్పు టకవకాశములేదు.

౫—ద్రౌపది మొదలగువారికి సమకాలమందే యనేకపతులుండిరని కానబడుచున్నది

౬—బహవోధవాః అనునప్పుడు బహవః అధవాః అనివిభజించి అనేకులగు. ధవసదృశులు కలుగుదురని యైనను చెప్పవచ్చును.

కాబట్టి ఈయుక్తుల వలన విచారించగా యీశ్రుతి స్త్రీపునర్వివా హమును చేయవచ్చునని చెప్పుచున్న దన్నమాట నమ్మదగినది కాద నుట స్పష్టము.

పయిన వ్రాసిన రెండుశ్రుతులకునుసమకాలమందు స్త్రీకిపునర్వివా హము నిషేధము గాని భిన్నకాలములయందు నిషేధముకాదని చెప్పి తిమా యింకొకబాధకూడను వచ్చుచున్నది అదియేమనగా భిన్నకా లమనగా పెనిమిటిచచ్చినపిమ్మట ననియర్థము చేసితిమా ఈయర్థ ము యేభాష్యమందు ఏశాస్త్రమందు ఏపురాణమందు వ్రాసియున్న దో ప్రతిపక్షులుచెప్పవలసియున్నది కొన్నిస్మృతులలో జెప్పబడియు న్నప్రకారము దేశాంతరగమనాది నిమిత్తములచేత పురుషునివిడిచి యుండుటయే భిన్నకాలమనిచెప్పి యున్నయెడల షండుని భార్యకు

జెప్పినట్లు విచారించినా స్త్రీ పునర్వివాహము లేకుండ చేసినందున పాపమే లేదే చండాలుగ నేమటయేమిబాగుగనున్నదో చూడుండి

౩ వేదములయందును శాస్త్రములయందును పెద్దల యాచారమందును ఏదియెట్లుగా నుండిననేమి మనకు భగవంతుడిచ్చినయంత స్వాకవమును తోడు జేసికొని ప్రవర్తింపవలయు ననుచు కలనైన శివకేశవాదినామంబులనోటబట్టక, వర్ణాశ్రమధర్మములనుగూడ క్రమక్రమముగ తగ్గింప ప్రయత్నముసేయుచు పూర్వులకట్టుబొట్టులను బాలమట్టువరు దూషించుచువచ్చిన వారికంటే జండాలురు పెక్కుమడుంగు లెక్కుడనుట కేమిసందేహము.

౪ ఎట్టులైనను మనపెద్దలేమి ప్రతిపక్షులపెద్దలేమి వేదశాస్త్రములకు సరియైనయర్థమును గనిపెట్టి స్త్రీ పునర్వివాహములులేకుండ జేసియుండగా ప్రతిపక్షులు క్రొత్తగా వేదార్థములు వ్రాయుటకంగీకరించరు వారెవరు ఆయర్థములు మూలాధారము లెవ్వి. వానికుదాహరణము లెక్కడ? కాబట్టి వేదవిశ్వాసరహితత్వము నిజముగా నేపక్షమందున్నదియు శ్రీమన్నారాయణమూర్తికి దెలియవలెను గాని మరు స్వార్థమాత్రులకు దెలియదు తెలిసినను అట్టినీచులనేమియు జేయజాలరు.

ఇతర తర్కశాస్త్రముల విషయమయి తరువాత నాలోచించినను ముఖ్యముగా ప్రతిపక్షులు తమపట్టుగొమ్మగా నెంచుకొనిన పరాశరస్మృతి వారికెంతయనుకూలముగా నున్నదో విచారించుటయే ముఖ్యమని తలంచెదను.

మాటిమాటికిని ప్రతిపక్షులు చంకలుగొట్టుకొనుచు ఈవిషయమై వ్రాయుచున్న పరాశరస్మృతి శ్లోకములకు వారుచేసిన యపార్థములను క్రమముగా ఖండించుచున్నాడను

కృతేతుమానవాధర్మా స్త్రేతాయాం గౌతమాస్మృతాః। ద్వాపరే శంఖలిఖితాః కలౌపారాశరాస్మృతాః॥

ఈశ్లోకమువలనను కలియుగమునకు పరాశరోక్తములే ధర్మములుగాని యితరములుకావని ప్రతిపక్షులు అర్థముచేసి నష్టేమృతేయనుశ్లోక

మః పరాశరస్మృతిలో వ్రాయబడియున్నదిగాన నష్టాదినిమిత్తముల
యందు స్త్రీలు పునర్వివాహము చేసికొనవచ్చునని ఢంకగొట్టి చాటుచు
న్నారుగాని యీవాదము నెలవురుటనే డింకగొట్టునది వారెరుంగ
రు అదియేమనిన.

ఈస్మృతియే కలియుగస్మృతిగాని ఇతరస్మృతులు కావని చెప్పినయె
డల గర్భాధానాదులగు షోడశకర్మలను గూర్చి యీపరాశరస్మృతి
యేమాత్రమును చెప్పనందున ఆకర్మలు కలియుగమునందు లేకనే పోవ
లసివచ్చును

౨ ఈస్మృతి యితరస్మృతులతో పాటు కలియుగధర్మములను చెప్పు
నంటిరా యితరస్మృతులలోని కలినిషేధాదులు వచ్చి ఈస్మృతిలోని కొ
న్ని విధులకు విరోధములగును

౩ ఈస్మృతిలో చెప్పబడనివి మాత్రమే యితరస్మృతిధర్మములు గ్రా
హ్యములంటిరా యీస్మృతిలో చెప్పబడిన క్షేత్రజకృత్రిమ సుతులును
గోపాలాన్నభోజ్యతయు కూడను అనుష్ఠేయములే కావలసివచ్చును

౪ మనుగౌతమశంఖలిఖిత స్మృతులు కలియుగంబునకు చెప్పబడి
యుండలేదుగాన వానిని బొత్తుగా విడువవలయుగాని తక్కిన స్మృతు
లు సామాన్యములు గనుక ఏస్మృతి కనుకూలించి యున్న శ్లోకార్థ
మునాయుగమునందు గ్రహింపవచ్చునంటిరా అశ్వాలంభ గవాలంభా
దులకు కలినిషిద్ధములని చెప్పిన వ్యాఘ్రపాదలోకాక్షి గార్గ్యవచనాదు
లకు ప్రయోజనమే లేకపోయెను.

౫ ఇతరస్మృతులు నిష్ప్రయోజకములగుట యీశ్లోకము వలనని
శ్చయమే గాని పరాశరస్మృతిలో చెప్పబడని యంశములను మన్వాది
స్మృతిచతుష్కమువలన గ్రహించవలయునందురా కణ్వాదిస్మృతు
లయందు చెప్పబడిన వివాహదీక్షాదులకు గతిపయి స్మృతులయందు
లేనేలేవు. గనుక యీశ్లోకమునకు అర్థమెట్లుగా చేయవలయు
ననిన.

కృతయుగమునందు మనువుచే చెప్పబడినవి ధర్మములనబడినవి ద్వా
పరయుగమునందు గౌతమునిచే చెప్పంబడినవి ధర్మములనబడినవి కలి

శ్రు॥ యాపూర్వం పతింవిత్వా౽థాన్యంవిందతేపరం। పంచౌదనంచ తావజం దదాతోనవి యోషతః। సమానలోకోభవతిపునర్భు వాపరఃపతిః। మోజంపంచౌదనం దక్షిణాజ్యోతి షందదా తి ఒకపెనిమిటిని మొదటబొందిమరియొకపెనిమిటిని బొందెనా। అజాపంచౌదనమను ప్రాయశ్చిత్తమువలన పునర్భువుతో డసమానలోకముగలుగునని శ్రుయందున్నంతమాత్రముచేత నే పునర్వివాహముకూడునని చెప్పుటజూడగా కల్లుదాగిన బ్రాహ్మణుడు కృచ్ఛ్రత్రియమువలన పవిత్రుడగునని చెప్పినంతమాత్ర మననే బ్రాహ్మణుడుకల్లుదాగవచ్చునని చెప్పుటవలెనేయున్నది

పుత్రికిఅథర్వణము.—ఉతయత్పతయోదశస్త్రియాఃపూర్వే అబ్రాహ్మణాః। బ్రహ్మచేత్ హస్తమగ్రహీత్సఏవపతిరేకధా। బ్రాహ్మణాఏవపతిర్నరాజన్యో నవైశ్యః। తత్సూర్యప్రబ్రువా నితి పంచేభ్యోమానవేభ్యః॥

ఒకస్త్రీకిమొదట బ్రాహ్మణులు కానివారుపదిమందిభర్తలైయుండినను బ్రాహ్మణుడు పాణిగ్రహణముచేసికొనుపక్షమున అతడేయామెకుపెనిమిటియనియు బ్రాహ్మణుడేపతిగాని రాజన్యుడును వైశ్యుడునుపతి గాడనియు- ఈయర్థమునుఐదుజాతుల మానవులకును సూర్యుడుచాటుచుతిరుగుచున్నాడనియు నయిశ్రుతి బోధించుచున్నది అని ప్రతిపక్షులు వ్రాసిరి.

ఈమంత్రార్థమననుసరించి ప్రతిపక్షులు ప్రవర్తింపబూనిన మెడల వర్ణాశ్రమధర్మములెంతచక్కగానైనసీదేశమందు వృద్ధిబొందుననుటకు లేశమయినాసందేహమున్నదా అదిమేమనిన ఒకతె మొదటమాలవానిసివివాహము జేసికొనిపిమ్మట నొకమంగలవానినితరువాతచాకలివానిని పిదపనొకకోమటిని తదనంతరమొక క్షత్రియునిపదకొక బ్రాహ్మణుని వివాహముజేసికొని యాబ్రాహ్మణుడుజేయుసోమచయన వాజపేయాది యాగములయందు సామిజేవమ్మననిపాగడ్డకేత్కటకూడదని యనువారువేదబాహ్యులుగారా? అహాహా యేమిచిత్రము విధవావివాహనిర్వాహకులకు, ఆడబోయినం దీర్థ

మెదురామెనని సల్లుదారికినదిగదా చక్క-నిశ్రుతియేమిభాగ్యము. స
కాని యీశ్రుత్యర్థముమన ప్రతిపక్షులమతము ననుసరించిన వారి
గైకొనిప్రవర్తించిరేని మనమేమియుననవలదు గానిమనమీ శ్రుతి
మరియొకయర్థమున్నదేమోలేకయది స్త్రీపునర్వివాహములని మత్త
ము చెప్పబడినదో అదిగట్టిగానాలోచించుకొనిగానిఅట్లుప్రవర్తింపవ
లదు ఏమనగబ్రహ్మబీజంబు వలన చండాలికి బుట్టినవాడయిన సునవ
సాక్ర రాగ్ర్యుడుఅనినవ్వుమదాబ్రాహ్మణుడు చండాలిని వివాహము చేసు
కొనవచ్చుననియర్థముసేయరాదు మరియేమిగాదే యువలయువనిన బ్ర
హ్మతేజస్సుసర్వోత్కృష్టమనిచేయవలయును, అర్థవాదలనగానివిమే
కాబట్టి పయిశ్రుతికిని బ్రాహ్మణుడు సర్వోత్కృష్టుడుగా సూహ్యము
చాటుచున్నాడని యర్థము గాని ఒకలెనీచజాతులవారిని పదిమంది
నిమొదట వివాహము జేసికొనవచ్చుననియు పిమ్మట బ్రాహ్మణునివి
వాహము జేసికొనవచ్చుననియు అట్లుజరిగించినది సోమిజేవమ్మకా
వచ్చుననియు అర్థముకాదు గనుక పయిశ్రుతికి ప్రతిపక్షులు జేసిన
యపార్థముయొక్క చక్కదనమును వారే మెచ్చుకొనవలయుగాని
మనము మెచ్చవలసినది కాదు. ఈపయినవ్రాసిన యన్ని హేతువులవ
లనను ప్రతిపక్షులు తమకనుకూలములని నమ్మినశ్రుతులు తోడనే ప్రతి
కూలములైనందున దీర్ఘవిచారగ్రహగ్రస్తులు గాకమానరని నాకుతో
చుచున్నది.

వేదములయందు స్త్రీపునర్వివాహముచేసికొనవచ్చుననియున్న వ్రాతకి
ని యట్లాచరించలేము గాన మనమందరమును వేదవిశ్వాస రహితుల
మైనట్లును కావునమనము కర్మచండాలురమైనట్లును ప్రతిపక్షులుమన
కు బుద్ధిసెప్పుచున్నారు. దీనికి
యస్తు వేదవిశ్వాసరహితోధర్మాత్పరాఙ్ముఖః। తన్నానుష్ఠితసజన్మనా
బ్రాహ్మణోపికర్మచండాలోభవేత్ -ఇదివ్రాసియున్నారు. ఇందునకు

౧ ప్రతిపక్షులుచెప్పినట్లయినను వేదశాస్త్రాదులుస్త్రీపునర్వివాహ
ముచేసికొనకయుండుట పుణ్యప్రదమనియు, ఒకవేళలోకముననుసరిం
చిచేసికొనినను దోషములేదనియు తెలుపుచున్నవంటిరి. పోనీ? వాం

[illegible] కష్టముగాన కలియుగమువారు వడవలెననుట స్పష్టము. పూర్వయుగములయందు యధేచ్ఛగా వర్తింపఁగూడని విధవావివాహమున్న యెడల ఈ తీర్పులేమి? వివాహమే చేసికొనరాదా! విధవావేదనము విధవావివాహమును పూర్వయుగములయందు యోగ్యములుగానే యెన్నఁబడినవని రా విధవావేదనోక్త నియమములు దప్పి వర్తించుట దోషాపాదక మెట్లగును కావున విధవావేదనము దక్క మరియొక యోగ్యమగు విధవావివాహము లేదనుట స్పష్టము.

కాబట్టి పూర్వయుగములయందయినను కొంతమట్టునకు యోగ్యముగానే యెన్నఁబడినది విధవావేదనమే కాని యధేచ్ఛము ప్రవర్తింపఁదగిన యథావివాహము కాదని యెంత స్పష్టముగానయిన దెలియుచున్నది

ఇదియునుంగాక నాన్యస్మిన్విధవా నారీ నియోక్తవ్యా ద్విజాతిభిః అని యెంచి మనుస్మృతిశ్లోకార్థమును దానిక్రింద వ్రాసిన కుల్లూకభట్టీయ వ్యాఖ్యానములోని స్త్రీణామేకపతిత్వధర్మ మనాదిసిద్ధ మనువచనార్థమును, దక్కఁగా గ్రహించిన యెడల దేవరాదులనియోగింపవలదనుట తప్ప స్వేచ్ఛను ప్రవర్తింపకూడిన వివాహము, అయుక్తమయినట్లు ప్రతివాదులేల యొప్పికొనరు. ఇదియిట్లుండగా దన్ను గట్టుకొనవాడు తానే తెచ్చికొనెననినట్లు ప్రతివాదులక్కడక్కడ పారాశరశ్లోకము మనకందిచ్చుచున్నారు. గాని దానికి వారుచేసిన యపార్థము ఎంతపరిహాసాస్పదమైయున్నదో చూడుండి!

విధవాయాంధ వేత్కన్యా నిర్దోషాధర్మవర్జితా । తస్యావాసః పితుర్వేశ్మ సలజ్జాచైవసర్వదా । దీనికి వారు వ్రాసినయర్థము. విధవయైనకన్యక నిర్దోషురాలై పతిచేతవిడువబడెనేని సర్వదా సిగ్గుగలిగి తండ్రియింటనేయుండవలయును అని వ్రాసినారు అహహా! యెంత వ్యర్థముగానున్నది యీయర్థము. మగడుగలదికూడ విధవయగునా బోలును! మరియొకనిగట్టుకొనినదైనను దాని విధవాత్వము పోదుకాబోలును. అయ్యో! ప్రతివాదులకోరికెలీడేరినా విధవల ముండమోపిడనము పోలేదుగదా!

దీనికి నేను వ్రాసిన గ్రంధము దాగుగా నుండె నేని న్యాయమార్గమునను సరించి వాదువచ్చునో యిదున్నాను యాకన్యావిధవాభవేత్ యా వసిదోషాధర్మప్రవిజ్ఞాతాకన్యాః వాసః పిత్రువేశ్మ (సా) సర్వదాన ంశ్చైవ

విధవయగు కన్యకయు నుదోషము లేకనే మగనిచేతవిడువబడిన దియు తండ్రియింట నుండవలయును. అదియెల్లప్పుడు శిక్షగలిగియే యుండవలయును. దీనివలననే విధవయగు కన్యకసంతతము పుట్టినిం టిలోనే యుండవలయుననిబాగా శరుణవాకు చెప్పి యుండగా ఇట్టి వాక్యము నవలంబించి నూతనమైన నష్టేమృతే యనశ్లోకము పా రాశరమని భ్రాంతిపడుట కేమి కారణమో తెలియదు.

మొదట వేశ్యక అనే విధవయగుట దానికి పునర్వివాహమగుటయ ప్పుడును అదివిధవగానే యుండుటఇన్ని విశేషములతో కూడిన దానిని పురుషుడు సంగమించుట దోషమేమియు లేయనిదే దానిని విడిచిపె ట్టుట అప్పుడది తండ్రియింటికి సేరుట ఎట్లు సంభవించునో బుద్ధిమం తులాలోచించితిరా ప్రతివాదుల వాదబలము లేకుపడకపోదు.

కాబట్టి పూర్వయుగములయందేది యెట్లున్నను కలియుగమున సం స్త్రీ పునర్వివాహము కూడదనుటకు పరాశరస్మృతియే ప్రమాణము నష్టేమృతే ప్రజితే యనుశ్లోకము శంఖస్యవచనం యథా అను శబ్దసా మర్థ్యముచేత కూడను పరాశరమతముకాదట్లు స్పష్టమగుచున్నది ందువల

జ్యేష్ఠభ్రాతా యథాతిష్ఠే దాధానం నైవకారయేత్ అనుజ్ఞాత స్తుర్వీతశంఖస్యవచనంయథా। నష్టేమృతే ప్రవ్రజితే క్లీబేచ పతితే పతౌ। పంచస్వాపత్సునారీణాంపతిరన్యో విధీయతే।

కావుననే వ్యాఖ్యాతకూడను యుగాంతరవిషయమని వ్రాసెను స్త్రీ పునర్వివాహము పదు శంఖుడభ్యనుజ్ఞనిచ్చియుండెనను కలినిషిద్ధము ను పరాశరుడు మతేమును చెప్పలేదాయెను. శ్లోకములు వేర్వేరెయు గా పదుశ్లోకము యొక్క అంతిమపాదము అశ్లోకము యొక్క అర్థ మును పూర్తిగా చేసి తిరుగా ఆదిశ్లోకార్థము పదు వర్తించునాయని

యుగమునందు పరాశరోక్తములు ధర్మము లనబడినవి. ఆయాయుగ
ములయందలిమనుజులక్రిమక్రిమముగ బలహీనులయినందున కృతయు
గధర్మములలో సాధ్యమయినంత మట్టునకు త్రేతాయుగమున మా
ర్పబడినవి కృత త్రేతాయుగములందలి ధర్మములలో సాధ్యమైన
మట్టునకు ద్వాపరంబున మార్పబడినవి సమర్థతలేకపోవుట చేత నీక్రిం
ది యుగములవారు పయియుగములధర్మములను గొన్నిటిని మార్చి
కొనినారుగొన్నిటిని మానికొనినారు గాని అట్లాచరించినందున దోష
మువచ్చునని కాదు కానిసమర్థులయిన పయియుగములవారు మా
త్రముక్రింది యుగములధర్మములను నాదరించుట దోషాపాదక మవు
ను కాబట్టి పారాశరములనగా అసమర్థులును అల్పాయుష్కులునగు
మనుజులు ఆచరింపజాలరని కృత త్రేతా ద్వాపరయుగధర్మములలో
పరాశరులవారిచేత మార్పబడ చెప్పబడి యున్న ధర్మములని యర్థ
ము— గనుకనట్టి ధర్మములను శేషంబునవిభాషితం అనినందున యి
తరస్మృతులలో చెప్పబడినసామ్య ధర్మములనుకలియుగంబునననుష్ఠే
యములనుట చక్కగానుండును.

కాబట్టిమన్వాదిస్మృతులలో నున్నయర్థమే యీపరాశర స్మృతి
యందునునున్న యెడలనది పారాశరము కాదుమన్వాదిస్మృతులయం
దెచ్చట నుగానరాని యర్థమునీపరాశరుడు చెప్పినప్పుడది పారాశ
రమనబడును ఒకయర్థము మన్వాదులందరివలన చెప్పబడినట్లున్నప్పు
డు పూర్వీకుడుమనువు గనుకమానవమని చెప్పుటసులభము ఇదియును
గాక పరాశరునిచే చెప్పబడినయర్థము మాత్రము గావలయుగాని
శబ్దమువలననే మిప్రయోజనమున్నది పరాశరేణోక్తోర్థః పారాశరః

యీపమునయర్థమునుబట్టినష్టేమృతే ప్రవ్రజితే క్లీబేచ పతితే పతౌ
పంచస్వాపత్సునారీణాం । పతిరన్యోవిధీయతే అనుశ్లోకార్థముపా
రాశర మామానవమాయని యోజింతము

యీశ్లోకమునుస్మృతిలోకూడనున్నట్లు పారాశరస్మృతి వ్యా
ఖ్యానమునందు అత్రిమనుః । అని వ్రాయంబడియున్నది నారదస్మృతి
[illegible] ష్టముగ గానబడుచున్నది [illegible] అందువలననిది మానవము

గాని పారాశరము కాదని బాగుగా తేటపడుచున్నందున యీశ్లోకము కలినిషేధములను జెప్పిన యితరస్మృతులచేత బాధింపబడనువచ్చును యుగాంతర విషయమని చెప్పనువచ్చును కాబట్టి యీయొక యుక్తిచేతనే ప్రతిపక్షులవాదము ఖండనము చేయబడకపోదు అయినను దీనిగూర్చి యింకను కొంత మత్సునకు వ్రాయుటయే మంచిదని తలంచుచున్నాను.

అకృతేతు మానవాధర్మా యనియు నశ్లోకార్థము బార్హస్పత్యము గాని పారాశరము కాదు బృహస్పతి చెప్పిననే పరాశరుడును చెప్పినాడుగాని పరాశరుడు క్రొత్తగా జెప్పినది కాదు అందువలన బృహస్పతి యుగరి యుగధర్మములను జెప్పినవాడే యగుచున్నాడు అట్టి బృహస్పతియే ఈ క్తానియోగా మునినా । నిషిద్ధాస్స్వయమేవతు యుగక్రమాదశక్యోయం కర్తుమన్యైర్విధానతః । తపోజ్ఞానసమాయుక్తాః కృతే త్రేతాయుగే నరాః ద్వాపరేచ కలౌ న్రూణాం శక్తిహానిర్హినిర్మితా । అనేకధా కృతాః పుత్రాః । ఋషిభిశ్చ పురాతనైః । నశక్యంతేధునాకర్తుం శక్తిహీనైరిదంతనైః । అని విధవా వేదనమును కలియుగము వారు శక్తిహీనులగు కారణమును బట్టి నిషేధించియున్నాడు బృహస్పతి ముందు రాగల పరాశరస్మృతినుద్దేశించి యాది కలియుగ సంబంధియని వ్రాసి యుండెను పరాశరస్మృతి విధవావేదనము విధించుననికూడను తెలిసి యుండవలసినదే. అట్లయినచో తనమొదటి వచనమునకు విరోధముగా ఈశ్లోకముల వ్రాయును, కాబట్టి నష్టేమృతేయను శ్లోకార్థము కృతేతు మానవాధర్మాః అను శ్లోకార్థమువలననే బాధింపబడినది.

అయినను ప్రతిపక్షులు విధవావేదనమును, విధవావివాహమును సశాస్త్రములని యెంచి అక్రమమేయనుచు వ్రాసియుండనున్నారు. అదియెంతవరకుగానున్నదో విద్యావంతులు యంతఃకరణమున విచారించిన వైనదెలియును. అసమర్థులగాన కలియుగమువారు విధవావేదనము చేయరాదు అనినందున నేమి తెలుసుకొనవచ్చునో విచారింతము. విధవావేదనము అనగా ఒక పురుషునిమాత్రము గనుపర్యంతము స్వైరవర్తకను గొన్ని నియమంబులకు గట్టుపడి సంభోగించుట ఈవ్రతము

గ్రంథసందర్భములను జూచినవారనను అలాగయిన మొదలిఇతర
ధములటుండగా నీశ్లోకముతరువాత నొకటివిడిచినపిమ్మట

త్రిశః కోట్యర్ధకోటీచ యానిలోమాని మానుషే తావత్కాలం
త్స్వర్గే భర్తారం యానుగచ్ఛతి। వ్యాళగ్రాహీయథావ్యా
బలాదుద్ధరతే బిలాత్ ఏవం స్త్రీపతిముద్ధృత్యతేనైవ సహా
దతే... అను రెండుశ్లోకములున్నవి మొదటివాని యందు
దము రెండవవాని కనుసరించుచున్నది లేకున్న రెండవశ్లోకమున
స్త్రీపదమునకు సహగమనము అర్థమేరాదు ఇదియుగాక మన
మగిమొకవిధమునవిచారించినను, ఈశ్లోకార్థమే గాక యీ
ముకూడను పరాశరస్మృతిసంబంధికానట్టే తేటపడుచున్నది
మెట్టిద

పరాశరుడు గ్రంథావసానమునందు.

ఏతత్పారాశరం శాస్త్రంశ్లోకపంచశతాధికం। త్రిసప్త
తిసమాయుక్తం। ధర్మశాస్త్రస్యసంగ్రహం॥

ఈపరాశరశాస్త్రము అయిదువందలడెబ్బది మూడుశ్లోక
ములకలది అనిచెప్పియున్నాడు.

మాధవాచార్యులు తనవ్యాఖ్యానప్రారంభమునందు.

ద్వేశతేద్వానవత్యాద్యాః । శ్లోకా అష్టోనషట్ఛతాః
అయిదువందలతొంబదిరెండు శ్లోకములను తానువ్యాఖ్యానము
యుచున్నట్లుచెప్పియున్నాడు

ఇందువలనపరాశరోక్తములుకానివి పందొమ్మిదిశ్లోకములు మా
ధవాచార్యుని నాటికి కలిసియున్నట్లుతెలియుచున్నదేగదా అకలిసి
న్నశ్లోకములేవో యేర్పరించుట దుస్తరమైన పనియైనను ఈపై
తే యనుశ్లోకముయొక్క యీపదత్రయపఙ్క్తి మాత్రము నితరము
క్తమని మనముగట్టిగావాదింపవచ్చును ఎట్లనగా వివాహప్రక
రణము మాధవాచార్యుడు వ్రాసినప్పుడు అక్రమముః అనియీయ
పఙ్క్తినేవ్రాసియున్నాడు నారదస్మృతియందును యీమూడుపఙ్క్తు
శ్లోకమేవ్రాసియున్నాడనుట మనప్రతివాదులునుమనమునుఎరిగియు

యే—అట్టిస్థితిలో మనమిదివ రాశర స్మృతిశ్లోకమే యనుట దాగు నున్నదో మాధవాచార్యునినాటికి తెలియున్న పరాశరస్మృతి శ్లోకములలోనిదియనుట దాగుగానున్నదో నేను చెప్పవలెను!

ఇవియన్నియు గాక యీనష్టేమృతేశ్లోకము పరాశరుల వారు చెప్పినది కాదనుటకు మంచిహేతువున్నది అదియేదనిన

పతౌ అనుపదము సాధువైనను అసాధువైనను అర్థము గా. అవి గరము మనకక్కఱలేదను కొందము కానివరాశరులవారికాలము నందు ఆపదమునకెట్టి వాడుకయున్నదో పరాశరుడితర స్థలములందు నెట్లువాడుకొనియున్నాడో పరాశరుని కుమారుడును శిష్యుడునైన వ్యాసుడు ఈపదమును తనగ్రంథములయందు నెట్లుగా ప్రయోగించియున్నాడో దానినిబట్టి యీశ్లోకము పరాశరునిది కానిది తెలియవచ్చును.

యాజ్ఞవల్క్యస్మృతి.—శ్లో॥ మృతేజీవతివాపత్యౌయానాన్యముపగచ్ఛ సేసాకీర్తిమవాప్నోతి। మోదతేచోమయాసహా

పారాశర్యమను పురాణశాస్త్రమునందు.

ఉభేరాంశగతేపత్యౌ। ధనేశే కేంద్రగేయది తానే పత్యౌ అని చెప్పియున్నారు.

భాగవతము భీష్మపర్వము

పత్యౌహతేసుజ్జైశ్చపణాదీన చేరనా పరాశరకుమారుడును శిష్యుడునైన వ్యాసుడు పత్యౌ అని ప్రయోగించియున్నాడు

కాబట్టి యీ హేతువుచేత విచారించినను ఈశ్లోకము పారాశరము కాదని తేటపడుచున్నది

ఇవియన్నియునిట్లుండగా ఈశ్లోకముయొక్క బలమెట్లున్నదో విచారింతము. నష్టేమృతే ప్రవ్రజితేక్లీబేచ పతితేపతౌ పంచస్వాపత్సునారీణాం। పతిరన్యో విధీయతే

పతిదేశాంతరగతుడయినను చచ్చినను సన్యసించినను పురుషత్వము పోయినను జాతిభ్రష్టుడయినను స్త్రీలకు ఇతరుడయినపతివిధింపబడు చున్నాడు

ఈయర్థము వేదమునకు కేవలము విరుద్ధము గానున్నది అట్లేమియు
దురేమో మనము చేసిన యర్థమును బట్టి యదేకస్మిన్ యూపే
ను యజుర్వేదమంత్రమును తస్మాదేకస్య యను ఋగ్వేదమంత్రమును
స్త్రీ పునర్వివాహమును నిషేధించుచు నేయున్నవి యీ రెండు మంత్ర
ములకును ఉదీర్ష్వనార్యభిజీవ యనుమంత్రమునకును ప్రతిపక్షుల
చేసిన యర్థమును బట్టి చూచినను మృతుడైనప్పుడు మాత్రము స్త్రీ పున
ర్వివాహ మంగీకర్తవ్య మయినట్లు కనపడుచున్నది యిప్పుడీశ్లోకా
ర్థము అన్ని యర్థములను గుటుక్కున మింగివేసినదేయింకా వేదవిరు
ద్ధముగా క మరియేమున్నది ప్రతిపక్షుల మతమందు యీశ్లోకములోని
మృతే అను రెండక్షరములు మాత్రము వేదవిరుద్ధము కాదని చెప్పగలరు
ఆ రెండక్షరముల నిమిత్తమీశ్లోకము పరమప్రమాణముగా గ్రహించ
చువచ్చుటకు ప్రయోజనము మాత్రము కనపడదు అయినప్పటికిన్
మృతే అను రెండక్షరముల యర్థము తర్వాతశ్లోకము వలన గలుగు
నే వవిధివలన బాధింపబడిన్నది.

మృతే భర్తరి యా నారీ । బ్రహ్మచర్యే వ్యవస్థితా । సా మృతా లభ
తే స్వర్గం యథా తే బ్రహ్మచారిణః ॥

యీశ్లోకార్థము భర్త చనిపోయిన పిమ్మట స్త్రీ బ్రహ్మచర్యమను వ్ర
తము చేసి అందువలన కలుగుఫలమును చెప్పుచున్నది కాబట్టి మృతేయను
రెండక్షరములు కూడను వెంటనే బలహీనములైనవి స్త్రీలకు సహగమ
నము మొదటిధర్మమనియు రెండవధర్మము బ్రహ్మచర్యమనియు మూ
డవధర్మము పునర్వివాహమనియు పరాశరులవారి తాత్పర్యము గాన
ఈమూటిని విధించినాడని యు ఇందున నష్టే మృతే శ్లోకము పునర్వి
వాహమును చెప్పుచున్నదనియు ప్రతిపక్షులు చెప్పుట మిక్కిలి యసం
గతముగానున్నది అట్లయిన యెడల నష్టే మృతే యను శ్లోకములోని యా
పదర్థమును స్త్రీ పునర్వివాహమును చెప్పునదియేకదా! మృతే భర్తరి
యను శ్లోకార్థమును త్రిస్రః కోట్యర్ధ యను శ్లోకార్థమును ఒకవిధవకే చె
ప్పవలసియుండెగదా ఆమెపెనిమిటి దేశాంతరగతుడైనప్పుడు స్త్రీ బ్రహ్మచర్య
ము గాని సహగమనము గాని చేయవచ్చునా అట్లు కాని యెడల ఆ శ్లోకము

లోనివికల్ప విధికిఫలమేమి అప్రోషిత పతికపెండ్లి జేసుకొన జేసినచో మి జేయవలసినది సన్న్యాసిభార్యయు షండునిభార్యయు పతితునిభార్యయు నేమిచేయవలసినది. వీండ్రు పునర్వివాహము జేసికొనవలసినదే గానివ్రతపతిక మాత్రము సహగమనబ్రహ్మచర్య పునర్వివాహములో నేదియైన జేసికొనవచ్చునని చెప్పుట కేమియాధారము కాబట్టి స్మృతియును నదివిశేషవిధిచేతబాధింబ బడినదని ప్రతిపక్షులు సమ్మతముచ్చుకొన వలసినదే ఆరెండపక్షములను వదిలిన పిమ్మట నష్టాదినిమిత్తచతుష్టయము నందుమాత్రమే స్త్రీలుతప్పకుండా వివాహము చేసికొనవలసివచ్చినది అట్లువివాహముచేసి కొనకున్న దోషము కూడా వచ్చునట్లున్నది ఈయర్థము వేదవిరుద్ధమని యుభయపక్షముల వారు నుతీసిన శ్రుత్యర్థముల చేతనుస్పష్టమగుచున్నట్లుముందు వ్రాసియున్నాను. కాబట్టియెన్నివిధముల చేతవిచారించినను పరాశరస్మృతి స్త్రీపునర్వివాహమునకు అభ్యనుజ్ఞ యిచ్చుచున్నదనుట అత్యంత భ్రాంతిమూలకమగుటనిశ్చయము. ఎట్లయినను ప్రతిపక్షులు మనకొకటిమాత్రమడుగకమానరు అదియేమనిన.

నారదస్మృతి —నష్టేమృతేప్రవ్రజితఇత్యాది.
నారదస్మృతి.—అష్టౌవర్షాణ్యుదీక్షేతేత్యాది.
వాసిష్టస్మృతి.—పాణిగ్రాహేమృతేకన్యేత్యాది.
నారదస్మృతి.—ఉద్వాహితాపియాకన్యేత్యాది.
మనుస్మృతి—సాచేదక్షతయోనిస్స్యాదిత్యాది.
శాతాతపస్మృతి—ఆయామపిహరేత్పూర్వామిత్యాది.
నారదస్మృతి —దేయాన్యత్రవివాహనాపిచేత్యాది.
ఈస్మృతిశ్లోకములయొక్క అర్థమునకు సామర్థ్యము లేదాకయనువప్రశ్నకుమాత్రము చక్కగానాలోచించి న్యాయమైనసమాధానము చెప్పవలసియున్నది.

ఇందునకుమనుస్మృతిలోనొకవచనమున్నది.

నద్వితీయశ్చసాధ్వీనాం క్వచిద్భర్తోపదిశ్యతే.

మంచివారైనస్త్రీలకు రెండవభర్త శాస్త్రమందెక్కడను విధింప

స్త్రీ చేసి కొనినయెడల ఎరిగియుందురని నమ్ముచున్నాను. ఆయా కాలమ లేలయనుష్ఠించుటలేదో ఆకారణము మాత్రము వారు వెదకినారో లో ఆః మొదిసందేహము మాత్రమున్నది. అవి యేదియనిన.

బోధాయనుడు. అనుష్ఠితంచ యద్దైవై ర్మునిభిర్యదనుష్ఠితం। నానష్ఠేయం మనుష్యైస్తదుక్తం కర్మ సమాచరేత్॥ దేవతలచేతను, మునులచేతను చేయబడినదియనము చేయరాదు వారిచేత చెప్పబడినది. మనది మనము చేయవలయును.

శ్రుతిస్మృతివిరుద్ధములయినపనులు మహాత్ములు చేసియున్నను వారిని దూషించరాదుగాని అవి మనము చేయుట మాత్రము కూడదు. యిసిద్ధాంతము ప్రతిపక్షులకంతగా బాగుండదనితలంచవీలు లేదు గానిమనవారు చేకొనవలసినదియగు అయిననుదమయంతీవృత్తాంతమంతనంగతమేగామన్నట్లునాకు దోచదు ఎందువలననగా పూర్వస్వయంవరమొబ్బుతు వర్ణ దెరుగునో లేదో మనకు ప్రత్యక్షముగా చెప్పుపురాణగాధలవపడలేదు యుగాంతర చరిత్రము కూడనయ్యున్నది-

ఉలూపిని అసాధ్విగాసుభద్ర నిందించినట్లుయీక్రింది శ్లోకములోనున్నది.

భారతం అశ్వమేధపర్వను - నావరాధోస్తి సుభగే। నరాణాం బహుభార్యతా। ప్రమదానాం భవత్యేష। మాతేభూద్బుద్ధిరీదృశీ

ఇందుపురుషులకు బహుభార్యత్వమున్నది గాని స్త్రీలకు బహుపతిత్వము లేదనియు నీకిట్టిబుద్ధి లేకపోయెనని యు చెప్పబడియున్నది నాగలోకవృత్తాంతమును ద్వాపరయుగవృత్తాంతమును నిదియందు అంతగా కలియుగమునందలి యవిగీతశిష్టాచారమన్న చెప్పవలసిన ప్రసక్తి లేదు. అవిగీతశిష్టాచారమయినమై యీయుగమునందలి గొల్లలు, కవలలు మాదిగలుకూడను ప్రతిపక్షులవలన చేర్పబడ్డవి.

యీరాజ్యమునందుఏ కొన్ని యి మున్ను ముందుగా చెప్పిపెట్టునది కారేనట పిమ్మటనే క్రమక్రమముగా బ్రాహ్మణుల వర్ణాంతమాచరించవలెనట, ఇది విచారించగా చక్కగనేయున్నది- గానియీ న్యాయపు వర్ణాంతర వివాహములు లేకుండుటముందుగా చెప్పిపెట్టిన శిష్టులు నా

లేదని యెందునూలలను జేత మనమను మానించవలసి వచ్చినది
ద్దయినదని మాత్రము శిష్టాచార మెట్లుకాకపోవును. దుష్టుడయిన
ది కష్టములేకుండ ఇష్టమువచ్చినట్లు నిష్ఠించువాడే శిష్టుడు కాబో
ను ఈ యర్థము నిదివరకు మనకు తెలియునే తెలియదు యికనక్కనే మన
గాధస్వముని జూచి శిష్టులందరు పరిహసింపుచున్నారు మనప్ర
తులు లంతలో శిష్టులయిపోవుచున్నారు తామువట్టిన కోడికిమూడే
ళ్లనినట్టువట్టుబట్టి మనమింకను శీఘ్రముగా శిష్టులను గాక బ్రాహ్మ
ర్దివద్దాశ్రము ధర్మములను విడువజాలకపమో మోక్షము ఏమో
గ్గమువచ్చునని స్వాధ్యాయజపహ్నానసంధ్యాదులలో మునిగితేలు
న్నాము.

ప్రతిపక్షులయిలాగున జెప్పగా కొందరీయనను శిష్టులు కాకపో
గాని బహుశః మనమాటలకు చెవియొగ్గి శిష్టులై [illegible]
ముదు గాదనితోచుచున్నది.

స్త్రీపునర్వివాహము నవవిధానమే ప్రతిద్యున్నదని కనపరచ [illegible]
దువరు.

ఈ విషయమై ప్రతిపక్షులు ప్రథమవివాహమునకెట్లో దీనికి నట్లని
యుటతప్ప విశేషముగా నేదియు జెప్పలేరు. ప్రథమ వివాహమం
ు దీనికిని బెట్టినయెడల ననేకబాధలు గలుగుచున్నవని యెంచెవిన
యున్నాడను.

ట్టి నానేర్చినదానిలో నిప్పటికి దోచినంతమట్టుకు స్త్రీపునర్వివా
ము ఎల్లవిధములను చేయ [illegible] తోచినందునను మనకరంభే
స్థలముగు లెరు-దుబుద్ధిమంతులైన మనపూర్వులు ఆచరించియుండ్రు
వలనను ఆసరికి ప్రతిపక్షులు చేసిన ప్రసంగమంత న్యాయముగా [illegible]
గా దోచనందునను నాయిష్టదైవమగు శ్రీమద్గోపాల వేరట్రి
వారి ప్రాప్యవయంబున్నకిట్లుబోధించినందునను బుద్ధిమంతులు
ందరిప్పటి పెద్దలనభిప్రాయంబుల్లును ఇట్టివయ్యెనందునను మ
రిగవపిష్టులవలె గొందరవ్యుత్పన్నులు విచారించకనే మోసపో
యినాభయంబువలనను సులభశైలినీ యువన్యాసము వ్రాసియవ

బడదు అనియర్థము దీనివలననే చెడిపెలకు రెండవధర్మ విధింపబడుచు న్నాడనుట స్పష్టమవుచున్నది. అట్టి యసాధ్వులైనను నిమిత్తములే విది యొకసేయొకధర్మము విడిచిమరియొకని గట్టుకొన రాదనియు అనిమిత్తములిట్టివిగనుండవలయుననియు, ఈశ్లోకార్థములు బోధించు చున్నవి.

చెడిపెలకుమాత్రమే యీవిధులయినమొదల శాస్త్రోక్తమార్గము ననుసరించినందున వాండ్రకేమిఫలమనిన ఫలము, ద్వివిధము, దృష్ట ఫలము, అదృష్టఫలమునని దృష్టమిహలోకము, అదృష్టము పరలోకము కాబట్టి యీపైశ్లోకములమార్గమునను సరించి పునర్వివాహ ములు చేసికొనిన చెడిపెలకు (అసాధ్వులు) ఇహలోకసుఖమనగా దృష్ట ఫలముమాత్రము కలదు ధర్మశాస్త్రమునను సరించ నప్పుడు దృష్టఫ లములేవా? యనిన మామతమునందు శాస్త్రోక్తమార్గమునను సరిం చినవానికే ద్వివిధములుగాని శాస్త్రాతిక్రమణము చేసినవారికి యి హపరములు రెండునుసున్న యనియే సిద్ధాంతము.

అసాధ్వులనగా నెవ్వరను ప్రశ్న పుట్టుచున్నయది. పరసుఖాపేక్ష లేని వారలనియర్థము.

ఈయసాధ్వీపునర్వివాహములైనను పూర్వయుగములయందే గాని యిప్పటివర్ణశ్రేష్ఠులకు గూడదు అదియేలయనిన ఇది కలియుగమందు బొత్తిగా నిషిద్ధమైనట్లు ముందేవివరించి యున్నాడను.

గొల్లమాదిగమాలవాండ్రలో నీయుగమునజరుగుచున్నవి గదా! యేశాస్త్రమువలననందురేమో వాం... ...బద్ధులుగాక దృష్టాదృ ష్టఫలాపేక్షబొత్తిగా ...వసకొనుచున్నారు గాని యది శాస్త్రీయ ము గాదు.

ఇకను ప్రతిపక్షులు గనపరచవలసిన రెండవయంశము.

స్త్రీపునర్వివాహము వలన దోషము లేదనికనపరచవలసి నందున ఈయంశమునకు ప్రతిపక్షులుఇందువలనదోషము లేదని ప్రత్యక్షము గా చెప్పుశ్లోకములనుగ నపరచ నలేదు కావునదీనికి నేను వ్రాయవలసి నదేమియు గన్పట్టదు..

స్త్రీపునర్వివాహములు కులమును పోగొట్టదని కనపరచవలసినదం.

నకు: శ్రేయస్త్రేయాన్ సోలాభే। పాపీయాన్ రిక్థమర్హతి। బహవశ్చేత్తు సదృశా। స్సర్వేరిక్థస్యభాగినః

ఇందువలన ద్వాదశవిధపుత్రులలోను పౌనర్భవుడు కూడను పై యువారులేనపుడు దాయార్హుడగునని యున్నదిగనుకను

యాజ్ఞవల్క్యస్మృతి—పిండదానాంశహరః। పూర్వాభావేపరంవరః।

పూర్వపువారులేనపుడు తర్వాతివారు పిండప్రదానమునకు దాయమునకును అర్హులగుదురని యున్నదిగనుకను

కులముపోదనివారి తాత్పర్యమైయుండవచ్చును గాని పూర్వయుగములయందు యీవనులు భిన్నకులములయందలి స్త్రీలను వివాహముచేసికొనినవారియందు బిడ్డలనుగనినట్లామెనా ఆ పుత్రులు సంయామము చేయుచు నేయున్నారు గాని యిందుమూలముచేత కులము విచ్ఛి యున్నట్లెంచరాదు

౪ పునర్వివాహము కలియుగ నిషిద్ధము కాదని కనపరచవలసినందునకు

ఏష్టైవ్యాతే ప్రవజితే అను శ్లోకము పరాశరస్మృతియందున్నది గనుక కలియుగనిషిద్ధము కాదని ప్రతిపక్షులు తలచియుండవచ్చును గాని అంగు వివరణమైయుండే వ్యాఖ్యానించియున్నది గావనిప్పుడు విస్తరించవలసిలేదు

౫ పునర్వివాహ మెప్పటికిని సదాచారమని కనపరచవలసినందుకు

నకు: నారాయణాంశసంభూతుడయిన అర్జునుడు నాగకన్యకయయిన యులూచి విధవయని యెరిగి వివాహము చేసికొనినాడనియును

దిక్పాలకులను సమితము లెక్కచేయక పునివం... దమయంతి స్వయంవరము చాటగా రాజర్షియయిన ఋతుపర్ణుడు వచ్చినాడనియు యీ రెండుదాహరణములు సదాచారముచున్నదనియందురు వదు ప్రతిపక్షులుగనవ వదుచున్నారు అయినను వారు బ్రహ్మదేవుడు కుమారికి వివాహము చేసికొనినదియు యయాతి రాజు బ్రాహ్మణకన్యకయగు దేవయానిని వివాహము చేసికొనినదియు ద్రౌపదియేకకాలమందైదుగురిని పెం

శ్రీరామానుజుండు బోధించినాడను దీనింబట్టి చదువుబుద్ధిమం
తులు ఇందుగలతప్పులకు క్షమించి ఇందువ్రాసియున్న యంశములయం
దేయంశమువలననైనను స్త్రీపునర్వివాహనిషేధమునుగూర్చి దా
డనియుక్తి యున్నట్లు రెండంబువకు బాడకట్టకేని ప్రసివత్తుం ఠ
మంగీకరింపక మనపూర్వులు నడిచినత్రోవనే నడచుటయుక్తము ఇ
టి విద్యావంతులలో నిజముగా గొందరు ప్రచ్ఛన్నబౌద్ధులు న
లోనే ప్రబలియున్నారు వారి రూపములు మాత్రము మన రూ
ముల వంటివేగాని మతంబులు మాత్రము వేరుగా నుంచుకొను
ట్టివారిమతంబులకు వారి ప్రవర్తనంబులే ద్యోతకంబులు హే
తువాదసామర్థ్యము తల్లి, తోడబుట్టు, గురువు దైవము, మాలమాదిగ
ను భేదము లను లెక్కసేయదు చార్వాకవాదము వయోనుభవిషయం
మని చార్వాకునకే తెలియదు సుగతునినాడు ప్రవృద్ధమైన బౌద్ధమంతం
నిప్పుడేమయినది ఎవనిమట్టునకు వాడు తానే బుద్ధిమంతుడనుకొను
ర్వాద పనికిరాదు సాధ్యమయినమట్టునకు భగవంతునిమీద భారముం
చి పూర్వాచారములననుసరించుచు వేదశాస్త్రములకు విరోధముగ
నుండునవి నాచారములుగా గొనక పరులదూషింపక తానుదూషింపబ
కనిర్మత్సరుడై నీతిగలిగి లోకనింద్యములు నప్రకృతములు నశ్రేయములు గాద
గినవిమనుచు సర్వలోకేశ్వరుండును సర్వాంతర్యామియు నగు శ్రీ
మన్నారాయణచరణంబులాశ్రయించుచు సదాశివుని సదాధ్యానించుచు
నుత్తమగృహస్థధర్మంబులనుండువారికి గొంత [illegible] గొంతకల్గున
యూహింపను తానుసర్వోత్కృష్టుండననియు నేనుబుద్ధిమంతుండనని వాదుచే
పోదుగాని మనకు దోచినదియితరులకు దోచకపోయెనుగదా? అయ్యో
వీరేమిచేతుననియు తనప్రాణమును తనయర్థములును లోకవిరుద్ధమైన
నకు దోచినపనియందే నియోగపరుచుననియు రేయుంబగళ్లు దలచేసిన
తండ్రులతల్లులు వారికావంతయావంతయుదీర్చనేరకను కాబట్టి నావిజ్ఞాపన
మాలకించి ధీమంతులయిన వారిందుగలమంచి యంశములనుగ్రహించెద
రు